

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 10, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు





# అర్ధరాత్రి చెప్పుల వరుస..

**పట్టపగలు మండుంటెండలో రైతుల క్యూలైన్లు.. ఈ సమస్యకు అంతం లేదా..? ప్రతినిత్యం ఆరంభమేనా..? ప్రశ్నిస్తున్న రైతులు**

10లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రైతాంగానికి ఉమ్మడి రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొన్న సమస్యలు 12 సంవత్సరాల తర్వాత పుష్కరాలు వచ్చినట్లు రైతన్నలకు యూరియా కొరత పగలు, రేయి అనే సమయం లేకుండా నరకం చూపెడుతుంది. నాయకులు, అధికార యంత్రాంగం ఇదిగో.. అదిగో అంటూ ఇప్పటికి రెండు మాసాల పుణ్య కాలాన్ని కాలగర్భంలో కలిపివేసారు. కరీంనగర్ పాత జిల్లా పరిధిలో ఎక్కడ చూసిన రైతులు పంట పొలాల కోసం, యూరియా సంపాదించే దిశలో ఎక్కని సింగిల్ విండో కార్యాలయం లేదు.. మొక్కని రాజకీయ పార్టీలేదు అంటే అతిశయోక్తి కాదు. ఇంత తతాంగం జరుగుతున్న పట్టించుకున్న నాయకుడు కరువయ్యారని రైతులు ప్రశ్నిస్తున్నారు.




మావోయిస్టు కేంద్ర కమిటీ బాధ్యతలు..

# తెలంగాణ పోరుబిడ్డకే..

**మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యాదర్శిగా తిప్పిరి తిరుపతి..**

దేశంలో అణగారిన ప్రజల పక్షాన ఎక్కడ పోరాటాలు జరిగిన అక్కడ ముందు వరుసలో ఉండేది. తెలంగాణ పోరుబిడ్డలే.. నాటి నుండి నేటి వరకు మావోయిస్టు కేంద్ర కమిటీ నేతలుగా గతంలో ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి (2004 నుండి 2018 వరకు), ఆ తదుపరి నంబాల కేశవరావు అలియాస్ బస్వారాజ్ గంగన్న (2018 నుండి 2025 వరకు) పనిచేసారు. ఇటీవల ముప్పాల లక్ష్మణ్‌రావు మే 21 2025న చత్తీస్‌ఘడ్ రాష్ట్ర బస్తార్ డివిజన్ లోని నారయణపూర్-కాంకేర్ జిల్లాల అడవుల్లో భద్రత దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో బస్వారాజ్‌తో పాటు మరో 28మంది మావోయిస్టులు చనిపోయారు. ఆ తర్వాత కేంద్ర మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలటరీ కమీషన్, కమిటీల సంయుక్త సమావేశం ఎక్కడ జరగలేదు. ఇటీవల తాజాగా, మావోయిస్టు కేంద్ర కమిటీ దేశంలోని ఒక రహస్య ప్రదేశంలో సమావేశమై, తెలంగాణ రాష్ట్రానికి చెందిన జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన పొలిట్ బ్యూరోలో కీలక బాధ్యతలు వహిస్తున్న తిప్పిరి తిరుపతి అలియాస్ దేవూజికి కేంద్ర మావోయిస్టు పార్టీ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినట్లు విశ్వసనీయ సమాచారం..?

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త



2లో

## లైంగిక దాడి
# నిందితుని అరెస్ట్

**వ్యవస్థల నిర్లక్ష్యంపై నోరు మెదపని పోలీసులు**

**నాలుగేళ్లలో కళ్ళు తెరవని అధికారులు**




కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో జరిగిన లైంగిక దాడి ఘటనలో కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితున్ని మంగళవారం పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మీడియా ముందు హాజరు పరిచి సిపి గౌస్ ఆలం వివరాలు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాలు 2లో



2లో

## మహిళ భద్రతకు అధికారులు
# సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త : మహిళ భద్రతకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మహిళ భద్రతపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళల రక్షణ కోసం జిల్లాలో పనిచేస్తున్న సఖి సెంటర్, భరోసా సెంటర్, మహిళా పోలీస్ స్టేషన్లు సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో
# డెలివరీల సంఖ్య పెరగాలి

**ఇంటింటా జ్వరం సర్వేలు నిర్వహించాలి**

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులతో మంగళవారంసమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ మీటింగ్ హాల్లో వైద్య అధికారులతో సీజనల్ వ్యాధులపై మరియు కీటక జనన వ్యాధుల నివారణపై తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజల్లో అవగా హన కల్పించాలని ఇంటింటా జ్వరం సర్వేలు డ్రైడే నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.




2లో

# లైంగిక దాడి నిందితుని అరెస్ట్

## వ్యవస్థల నిర్లక్ష్యంపై నోరు మెదపని పోలీసులు

## నాలుగేళ్లలో కళ్ళు తెరవని అధికారులు

**కరీంనగర్ క్రైమ్,(ప్రభాతవార్త):** జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో జరిగిన లైంగిక దాడి ఘటనలో కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితున్ని మంగళవారం పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మీడియా ముందు హాజరు పరిచి సిపి గౌస్ ఆలం వివరాలు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు పెద్ది దక్షిణ్ మూర్తి అలియాస్ దక్షిణామూర్తి(23) మహారాష్ట్ర లోని గఢ్చిరోలి జిల్లా సిరోంచ తాలూకా లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.ఇంటర్ వరకు చదువుకొని సుమారు నాలుగు సంవత్సరాల క్రితమే కరీంనగర్ జిల్లా కేంద్రానికి వచ్చిన నిందితుడు మొదట ఆర్కిడ్ ఆసుపత్రిలో వార్డ్ భాయిగా పనిచేసి,ఆ తరువాత హరిణి ఆసుపత్రిలో మేల్ నర్సుగా చేరాడు.మద్యం సేవించి విధులకు హాజరవడం తో అతనిని ఉద్యోగం నుంచి తొలగించడంతో తిరిగి స్వగ్రామానికి వెళ్ళి కొంతకాలం అక్కడే ఉండిపోయాడు. తిరిగి కరీంనగర్ కు వచ్చిన దక్షిణామూర్తి ప్రస్తుత ఘటన జరిగిన ఆసుపత్రిలో కాంపౌండర్ గా చేరాడు. మద్యానికి బానిసై తరచుగా అశ్లీల వెబ్సైట్లో చూసే దక్షిణామూర్తి ఈ నెల 6న చికిత్స కోసం వచ్చిన యువతికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడ్డాడు. స్పృహలోకి వచ్చిన యువతి ఆరోగ్యం సహకరించకపోవడంతో కుటుంబ సభ్యులకు తెలపగా ఈనెల 8న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఆధారాలు సేకరించి నిందితుని కోసం గాలించి సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఆసుపత్రి గదిలో ఆధారాలు సిసి పుటేజీలు నిందితుని వ్యవహార శైలిపై పలు ఆధారాలు సేకరించిన పోలీసులు దక్షిణామూర్తిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరపరిచి,రిమాండ్ కి తరలించనున్నట్లు సిపి తెలిపారు. స్పష్టత లేని పోలీసుల వివరణ: నిందితుడు నాలుగేళ్ల క్రితమే కరీంనగర్ కు వచ్చి ఆర్కిడ్, హరిణి హాస్పిటల్ లలో పనిచేసినట్లు చెబుతున్న పోలీసు ఉన్నతాధికారులు ఘటన జరిగిన ఆసుపత్రి వివరాలు వెల్లడించకపోవడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆసుపత్రిలో ఉన్న పేషెంట్ కు మత్తుమందు ఇచ్చినిందితుడు లైంగిక దాడి జరిపినట్లు చెప్పిన పోలీసు అధికారులు మత్తుమందు మాత్రం ఆసుపత్రిలో అందుబాటులో లేదని చెప్పడం విచిత్రంగా అనిపించక మానదు. 23 ఏళ్ల నిందితుడు నాలుగేళ్ల క్రితమే కరీంనగర్ కి వచ్చి వివిధ హాస్పిటల్ లో పనిచేసినట్లు చెబుతున్న పోలీసు ఉన్నతాధి కారులకు నాలుగేళ్ల క్రితం ఆ నిందితుడు మైనర్ బాలుడు అని,మైనర్ నీ ఎందుకు పనిలో పెట్టుకు న్నారని సదరు ఆసుపత్రులను ప్రశ్నించకపోవడం గమనార్హం.. నిందితుడు పని చేసిన కాలంలో మైనర్‌నని తెలిసి పనిలో పెట్టుకున్న ఆసుపత్రులు కూడా బాల కార్మిక శాఖ, పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడం వ్యవస్థలలోని లోపాల ను ఎత్తిచూపు తుంది. ఇక మత్తుమందు ఘటన జరిగిన ఆసుపత్రి ఫార్మసీలో లేనప్పుడు నిందితుడు ఎక్కడి నుంచి మత్తు మందు తీసుకువచ్చి ప్రయోగించి చాడని చెప్పకపోవడం, ఘటన జరిగిన ఆసుపత్రి పై ఇంకా విచారణ జరుపుతున్నామని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది.ప్రెస్ మీట్ లో ఆసుపత్రి పేరు ఎందుకు చెప్పడం లేదు అని ప్రశ్నిస్తే జవాబు చెప్పకుండా దాటవేశారు..కేసు విచారణ పూర్తి నిష్పక్షపాతంగా జరిపించి బాధితురాలికి న్యాయం చేస్తారా లేదా అనే ఆరోపణలు లేకపోలేదు.ఇటీవల కాలంలోనే కేసులకు భయపడి ఓ ప్రభుత్వ ఉద్యోగి బలవన్మరణానికి పాల్పడితే కేసు నమోదు చేసి ఇన్స్పెక్టర్ నీ నిందితురాలుగా చేర్చిన కరీంనగర్ పోలీసులు, అచేతనంగా ఆసుపత్రి బెడ్ పై ఉన్న యువతిపై ఆసుపత్రికి చెందిన సిబ్బంది అత్యాచారానికి పాల్పడితే ఆ హాస్పిటల్ యాజమాన్యంపై కానీ,డాక్టర్లపై కానీ కేసు నమోదు చేయకపోవడం వెనక ఏం మతలాబ్ ఉందో పోలీసు ఉన్నతాధికారులే చెప్పాలి.


ప్రెస్ నోట్

# మహిళ భద్రతకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి



## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** మహిళ భద్రతకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మహిళల భద్రతపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళల రక్షణ కోసం జిల్లాలో పనిచేస్తున్న సఖి సెంటర్, భరోసా సెంటర్, మహిళా పోలీస్ స్టేషన్లు సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భరోసా సెంటర్ కు వచ్చే పోక్సో కేసులను తప్పకుండా సఖి కేంద్రం దృష్టికి తీసుకొని వచ్చి బాధిత మైనర్ బాలికలకు అవసరమైన అన్ని రక్షణ చర్యలు కల్పించాలని ఆయన కోరారు. సఖి సెంటర్ కు, పోలీస్ స్టేషన్ కు ఎక్కువ శాతం గృహ హింస కేసులు వస్తున్నాయని, కాబట్టి మహిళా పోలీస్ స్టేషన్, సఖి కేంద్రం ఒకే విధమైన కేసులు పర్యవేక్షి చే ఎప్పుడూ కలిసి పని చేయాలని కలెక్టర్ కోరారు. మహిళా పోలీస్ స్టేషన్ లో ఇద్దరు పోలీసు అధికారులు ఎక్కువ కేసులు డీల్ చేయడం కష్టమని సఖి సెంటర్లు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మహిళా పోలీస్ స్టేషన్కు వచ్చే కేసులలో సఖీ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించాలని, ప్రతి కేసును ఆరు నెలలపాటు ఫాలో అప్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నెల అన్ని వింగులు సమావేశం ఏర్పాటు చేసుకొని కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, బాధిత మహిళలకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లో మహిళలకు సంబంధించి నమోదయ్యే ఎఫ్ ఐ ఆర్ వివరాలు భరోసా వారి నుండి సేకరించి బాలల రక్షణ విభాగం కు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, ఏసీబీ కృష్ణ, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# తెలంగాణ పోరుబిడ్డకే.. మావోయిస్టు కేంద్ర కమిటీ బాధ్యతలు..

## మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యాదర్శిగా తిప్పిరి తిరుపతి..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** దేశంలో అణగారిన ప్రజల పక్షాన ఎక్కడ పోరాటాలు జరిగిన అక్కడ ముందు వరుసలో ఉండేది. తెలంగాణ పోరుబిడ్డలే.. నాటి నుండి నేటి వరకు మావోయిస్టు కేంద్ర కమిటీ నేతలుగా గతంలో ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి (2004 నుండి 2018 వరకు), ఆ తదుపరి నంబాల కేశవరావు అలియాస్ బస్వారాజ్ గంగన్న (2018 నుండి 2025 వరకు) పనిచేసారు. ఇటీవల ముప్పాల లక్ష్మణ్‌రావు మే 21 2025న చత్తీస్‌ఘడ్ రాష్ట్ర బస్తార్ డివిజన్ లోని నారాయణపూర్-కాంకేర్ జిల్లాల అడవుల్లో భద్రత దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో బస్వారాజ్‌తో పాటు మరో 28మంది మావోయిస్టులు చనిపోయారు. ఆ తర్వాత కేంద్ర మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలటరీ కమిషన్, కమిటీల సంయుక్త సమావేశం ఎక్కడ జరగలేదు. ఇటీవల తాజాగా, మావోయిస్టు కేంద్ర కమిటీ దేశంలోని ఒక రహస్య ప్రదేశంలో సమావేశమై, తెలంగాణ రాష్ట్రానికి చెందిన జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన పొలిట్ బ్యూరోలో కీలక బాధ్యతలు వహిస్తున్న తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజికి కేంద్ర మావోయిస్టు పార్టీ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినట్లు విశ్వసనీయ సమాచారం..? మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరోలో కీలక బాధ్యతలు వహించిన వారికే సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించేవారిని, ఈ సారి మిలటరీ కమీషన్ చీఫ్‌గా, పొలిట్ బ్యూరో సభ్యునిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజికి అప్పగించినట్లు తెలిసింది. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మరో మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్‌ల పేరు కేంద్ర కమిటీ సమావేశంలో పరిశీలించినట్లు తెలియవచ్చింది. ఎక్కువ శాతం నాయకత్వంలోని అధినేతలు దేవుజీ నాయకత్వాన్ని బలపర్చినట్లు తెలుస్తుంది. మావోయిస్టు పార్టీ ఆర్థిక వేత్తగా, కేంద్ర కమిటీ సభ్యునిగా పనిచేస్తున్న వేణుగోపాల్ విధాన నిర్ణయాల్లో పార్టీలో కీలక భూమిక పోషిస్తున్నా రని, ఆయనకు మరో బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తుంది. యుద్ధ వ్యూహాలలో మంచి పట్టు ఉన్న దేవుజికి కేంద్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యత లు అప్పగించినట్లు తెలుస్తుంది. దండకారణ్యంలో పార్టీ కార్యకలాపాల నిర్వహణకు ప్రతికూల పరిస్థితులు ప్రస్తుతం నెలకొనడంతో రెడ్ కారిడర్ ఏరియాలో చాలా భూభాగాన్ని భద్రత బలగాలు కైవసం చేసుకోవడం. ముఖ్య మావోయిస్టు నాయకులే టార్గెట్‌గా ఉధృతమైన ఆపరేషన్‌లు చేపడుతుండడంతో, ఎదురుదాడులు చేయవల్సిన పరిస్థితులను కేంద్ర మావోయిస్టు అధిష్టాన వర్గం సునిశితంగా పరిశీలించి, దేవుజికి అప్పగించినట్లు తెలిసింది.



### దండకారణ్య డికెఎస్‌జెడ్‌సి.. బాధ్యుడిగా హెడ్మాకు బాధ్యతలు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కఠినమైన అనిచివేత చర్యలతో గత రెండు సంవత్సరాలుగా దండకారణ్య ప్రాంతాలలో అతలాకుతలమైన మావోయిస్టు పార్టీ వందలాది మంది పార్టీ ముఖ్య నేతలను, సభ్యులను కోల్పోయింది. ఇప్పుడు సరికొత్త యుద్ధ వ్యూహరచనలో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవల మావోయిస్టు పార్టీలో " కోల్డ్‌వార్ " పేరిట రహస్యంగా ఓ లేఖ వైరల్ అయింది. ఆ లేఖలోని సారంశం ఈ విధంగా ఉన్నట్లు తెలుస్తుంది. దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ డికెఎస్‌జెడ్‌సి బాధ్యతలతో పాటు మిలటరీ ప్లాటూన్ నెంబర్ 1 ఇంచార్జిగా ఉన్న మడావి హెడ్మా అలియాస్ సంతోష్‌కు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తుంది. దక్షిణ బస్తర్ అటవి ప్రాంతంపై మాత్రమే పట్టు ఉన్న హెడ్మాకు డికెఎస్‌జెడ్‌సి కార్యదర్శి బాధ్యతలు అప్పగించినట్లు తెలుగు రాష్ట్రాలకు చెందిన మరో సీనియర్ మావోయిస్టు నేత తక్కల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్నను అనారోగ్య కారణంగా పక్కన పెట్టినట్లు తెలుస్తుంది. ఈ మేరకు డికెఎస్‌జెడ్‌సి కార్యదర్శిగా హెడ్మాను నియమించినట్లుగా తెలియవచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రత బలగాలకు హెడ్మా మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్న మొట్టమొదటి వ్యక్తి కావడంతో ఈ ప్రాంతాన్ని అప్పగించినట్లు తెలుస్తుంది. దండకారణ్యంలో అనువనువు నిశితంగా తెలిసిన ఏకైక మావోయిస్టు నేత హెడ్మా కావడంతో మిలటరీ ఆపరేషన్లు మరింత వేగవంతం చేసే యోచనలో మావోయిస్టు పార్టీ నాయకత్వం సమలోచనలు చేసినట్లు తెలిస్తుంది. ఈ కోవలోనే మిలటరీ ఆపరేషన్ బాధ్యతలను హెడ్మాకు పూర్తిగా అప్పగించినట్లు తెలుస్తుంది.

# ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీల సంఖ్య పెరగాలి

## ఇంటింటా జ్వరం సర్వేలు నిర్వహించాలి

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులతో మంగళవారంసమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ మీటింగ్ హాల్లో వైద్య అధికారులతో సీజనల్ వ్యాధులపై మరియు కీటక జనన వ్యాధుల నివారణపై తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజల్లో అవగా హన కల్పించాలని ఇంటింటా జ్వరం సర్వేలు డ్రైడే నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ మధ్య కాలం లో కురిసిన భారీ వర్షాల కారణంగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో డిస్పో గ్లాస్ లలో,కంటైనర్స్‌లో వాటర్ నిలిచిపోయి దోమలు వృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని, డ్రై డే కార్యక్రమంలో భాగంగా నీటి నిలువ ఉన్న పాత్రలను పారబోసి స్టాగ్నెట్ అయిన వాటర్‌లో ఆయిల్ బాల్స్ వేయడం, వలన దోమ లార్వాలు వృద్ధి చెందకుండా ఉంటాయని తద్వారా జ్వరాల వ్యాప్తి తగ్గుతుందని తెలిపా రు. ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలు సంఖ్య 90 శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల లో డెలివరీల సంఖ్య చాలా తక్కువగా ఉందని పని తీరు మెరుగు పరుచుకోవాలని హెచ్చరించారు. వచ్చే మూడు నెలలలో డెలివరీల సంఖ్య 90 శాతం శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో నే చేయించాలని ఆదేశించారు. ఈ.డి.డి. సమీపంలో ఉన్న గర్భిణులను గుర్తించి టీం సహకారం తో ప్రభుత్వ దవాఖానాలో డెలివరీలు అయ్యేటట్లుగా మోటివేషన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్, ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ .శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్,డాక్టర్‌జైపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన డిపిఒ రవీందర్, పాల్గొన్నారు.


## పేరు మార్పు..

పన్నాల రాజేందర్ తండ్రి ప్రతాప్ రెడ్డి గ్రామం కట్లకుంట, మండలం మేడిపల్లి, జిల్లా జగిత్యాల అను నా పాస్ పోర్ట్ నెంబర్ ఎ5182595 గల దానిలో నా పేరు పన్నాల రాజేందర్‌గా ఉన్నది. కావున నా ఆధార్ కార్డులో పన్నాల రాజేందర్ రెడ్డిగా ఉన్నది. కాగా నా పేరు పన్నాల రాజేందర్ రెడ్డి.

# యూరియాను అందించి రైతులను ఆదుకోవాలి

## -మాజీ ఎమ్మెల్యే దాసరి

ఓదెల,ప్రభాతవార్త:

రైతులకు అవసరమైన యూరియాను వెంటనే అందించి రైతులను ఆదుకోవాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి అన్నారు మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంగళవారం ఓదెల మండల కేంద్రంలో ర్యాలీగా బయలుదేరి తహసిల్దార్ కార్యాలయం ముందు బి ఆర్ఎస్ నాయకులు, రైతులతో ధర్నా చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండించే పంటలో యూరియా లేక పంట పండదని రైతులు ఆవేదనకు గురవుతున్నారు రైతులందరూ పనులు పక్కన పెట్టి యూరియా కోసం లైన్లో ఉండి రోజుల తరబడి పడిగాపుల కాస్తున్న సరిపడ యూరియా రైతులకు అందుతా లేదన్నారు రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు ఆరుగాలం కష్టపడి పంటను పండిస్తేనే ప్రజలు బతికేది, రైతు బతికేదిఅందరూ భోజనం చేస్తారని అటువంటి రైతుకు పంట సమయానికి యూరియా అందించక రైతులను ఇబ్బందుల చేస్తున్నారని అలాగే ఎన్నికల హామీలు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ పూర్తిగా చేయలేదని రైతులు ఏసంగీ లో పండించిన వరి సన్న రకం ధాన్యానికి ఒక క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తామని నమ్మబలికి ఇంతవరకు బోనస్ ఇవ్వలేదని వెంటనే సన్న రకం పండించిన అందరి రైతులకు క్వింటాలకు



500 రూపాయల బోనస్ అందించాలని కోరారు ఇప్పటికైనా రైతులకు సరిపడే యూరియా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం తహసిల్దార్ ధీరజ్ కుమార్ కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ జీల తిరుపతి యాదవ్,మాజీ సర్పంచులు గుండేటి మధు యాదవ్, కర్క మల్లారెడ్డి, తెలుసూరి కొమురయ్య, పోతుగంటి రమరాజు ,దామోదర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఐరెడ్డి కిషన్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ నాయకులు డాక్టర్ కే సతీష్ బోడకుంట నరేష్, చర్లపల్లి సురేష్, మద్దెల శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్‌కు స్థలం కోసం తహసిల్దార్‌కు వినతి

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించాలని మంగళవారం తహసిల్దార్ దిరాజ్ కుమార్ కు వినతిపత్రం అందజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ సందర్భంగాఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పని సుదర్శన్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయ నిర్మాణం కొరకు స్థలం మంజూరు చేయాలనిఅన్నారు అలాగే ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నామని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన స్థానిక సమాచారాన్ని ప్రింట్ అలాగే పిడిఎఫ్ పేపర్లు యూట్యూబ్ ఛానల్స్ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరేస్తున్నామని ఈ క్రమంలో మేము ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికీ సొంత ఖర్చులతో 2022 లో రిజిస్టర్ చేయించి ప్రెస్ క్లబ్ ను స్థాపించుకొని అద్దె భవనాల్లో మా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తలు అందించాల్సిన మేము సొంత భవనం లేని కారణంగా అనేకఇబ్బందులను ఎదుర్కొంటున్నామనిప్రజల పక్షాన ప్రభుత్వంతో సన్నిహితంగా పనిచేస్తున్న మేము చేస్తున్న విజ్ఞప్తి ఏమనగా మా ప్రెస్ క్లబ్ భవిష్యత్తులో సుస్థిరంగా, సమర్థవంతంగా నిర్వహించుకొనుట కొరకు అలాగే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయడం కొరకు భవన నిర్మాణం అవసరమై ఉన్నది.కావున ప్రెస్ క్లబ్ నిర్మాణం కొరకు అవసరమైన స్థలం ప్రభుత్వ భూమిని మండల కేంద్రమైన ఓదెలలో కేటాయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు చెరుకు శంకర్ ప్రధాన కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి సలహాదారుడు ఇరుకుల వీరేశం రాచర్ల తిరుపతి తోపాటు తదితరులు పాల్గొన్నారు

## కాళోజీ జీవితం మనందరికీ ఆదర్శం

### -అఫిషియేటింగ్ జిఎం రాముడు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ప్రజా కవి కాళోజీ జీవితం మనందరికీ ఆదర్శప్రాయం అని అఫిషియేటింగ్ జిఎం రాముడు అన్నారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్ర పటానికి అఫిషియే టింగ్ జిఎంరాముడు పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ జీవితం నుండి స్ఫూర్తి పొందాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్ అరవింద రావు, డిజిఎం మురళీకృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఎఫ్అండ్ఎ రాంచందర్, డివైపిఎం వేణుగోపాల్, ఎస్టేట్ ఆఫీసర్ సునీత, సీనియర్ పిఓ ఎస్.సాధన్, పిఎ సత్యనారాయణ, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మనోవేదనతో వ్యక్తి ఆత్మహత్య

ప్రభాతవార్త కోనరావుపేట:

ఆరోగ్యం సహకరించడం లేదని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోనరావుపేట మండలం శుద్దల గ్రామంలో చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం శుద్ధ గ్రామానికి చెందిన అలువాల దేవయ్య (57) అనే వ్యక్తి చాకలి వృత్తి తో పాటు బ్యాండ్ వాయించడం డీజే నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో రెండు సార్లు ఆక్సిడెంట్ కావడం కాలు విరిగింది. శాస్త్ర చికిత్స చేసుకున్న అనంతరం కొన్ని రోజుల తర్వాత షుగర్ వ్యాధి రావడం మనోవేదనకు గురయ్యాడు దీంతో ఆరోగ్య సహకరించకపోవడంతో జీవిత మీద విరక్తి చెంది సోమవారం రాత్రి పొలం వద్ద వెళ్తానని వెళ్లి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

సాయంత్రం ఏడు గంటలకు వరకు కూడా రాకపోవడంతో ఆ ప్రాంతాన్ని కుటుంబ సభ్యులు రాత్రంతా వెతికారు. పొలం వద్ద ఉన్న ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు గుర్తించి పోలీసుల సమాచారం అందించారు. ఈ విషయమై కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్ చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య లక్షి ్మ కూతురు సౌజన్య కుమారుడు రాజశేఖర్ ఉన్నారు

# నేరాలు-దారుణాలు

## బైక్ ఢీకొని వ్యక్తి మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి గ్రామానికి చెందిన అచ్చ గంగారం 56 సోమవారం సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకొని సైకిల్ పై వస్తూ ఉండగా తాటి పెల్లి గ్రామ శివారులోని మోర పెల్లి బైపాస్ రోడ్డు వద్ద జగిత్యాల వైపు నుండి తాటిపల్లికి గ్లామర్ బైక్‌పై వస్తున్న జగిత్యాలకు చెందిన మహేష్ అనే వ్యక్తి నిరక్ష ్యంగా బైక్ నడిపి సైకిల్ ను వెనకాల నుండి ఢీకొట్టడంతో తీవ్ర రక్త గాయాలైన గంగారం ను జగిత్యాల ప్రభుత్వాల ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం ఆరోగ్య ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. సోమవారం రాత్రి చికిత్స పొందుతూ గంగారం మరణించడంతో మృతుడి కొడుకు అచ్చ సురేష్ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## తిరుమలలో గుండెపోటుతో వేంపేట మాజీ సర్పంచ్ మృతి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని వేంపేట మాజీ సర్పంచ్, బిజెపి సీనియర్ నాయకుడు, న్యాయవాది మారంపల్లి శ్రీనివాస్ మంగళవారం తెల్లవారు జామున తిరుమల లో గుండెపోటుతో మృతి చెందారు.వివరాల్లోకి వెళితే.. గ్రామస్తుల కథనం ప్రకారం..వేంపేట గ్రామానికి చెందిన ఇద్దరు మిత్రులతో కలసి శ్రీనివాస్ ఆదివారం తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. మంగళవారం ఉదయం ఒంటిగంట ప్రాంతంలో తిరుమల వీధుల్లో ఫోన్ మాట్లాడుతూ ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలగా.. గమనించిన గుర్తు తెలియని వ్యక్తి ఇచ్చిన సమాచారంతో అంబులెన్స్ ద్వారా ఆసుపత్రిలో చేర్పించారు.అప్పటికే ఆయన మృతి చెందినట్టు వైద్యులు ప్రకటించినట్లు తెలిపారు. మంగళవారం రాత్రి వరకు మృతదేహం వేంపేట చేరుకునే ఆవకాశాలు ఉండగా బుధవారం ఉదయం అంత్యక్రియలు జరుగవచ్చని గ్రామస్తులు పేర్కొన్నారు.

### శ్రీనివాస్ మరణం పట్ల విధులకు దూరంగా న్యాయవాదులు

న్యాయవాది మారంపల్లి శ్రీనివాస్ ఆకస్మిక మరణం పట్ల మెట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం విధులకు దూరంగా ఉన్నారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ..మంచి మిత్రుడు,తోటి న్యాయవాది శ్రీనివాస్ మరణం బాధాకరమని పేర్కొన్నారు.

### వేంపేట గ్రామంలో విషాదఛాయలు

వేంపేట మాజీ సర్పంచ్, న్యాయవాది,బిజెప సీనియర్ నాయకులు మారంపల్లి శ్రీనివాస్ అకాల మరణం పట్ల వేంపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వేంపేట గ్రామ అభివృద్ధి కోసం శ్రీనివాస్ అహర్నిశలు కృషి చేశాడని,ఆయన లేని లోటు పూడ్చలేనిదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి బాధను వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి పట్టణ శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వేంపేట గ్రామానికి చెందిన మగ్గిడి నర్సయ్య (58)వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు.వివరాల్లోకి వెళితే..వేంపేట గ్రామానికి చెందిన మగ్గిడి నర్సయ్య వేంపేట నుండి ఎక్సల్ ద్విచక్ర వాహనంపై మెటుపల్లి వస్తుండగా..మెటుపల్లి నుండి వేంపేట వైపు వెళుతున్న టాటా ఎస్ వాహనం ఢీకొట్టగా మృతి చెందినట్లు, సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మందుల కంపెనీ యజమానికి 40 వేల జరిమానా.. ఒక వారం జైలు శిక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నాణ్యతలేని మందులు విక్రయించిన కళింగ హెల్త్ కేర్ కంపెనీ యజమానికి రూపాయలు 40 వేలు జరిమానా విధించినట్లు జిల్లా డ్రాగ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ జూలై నెల 2024 వ సంవత్సరంలో జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్ తనిఖీల్లో భాగంగా మొగ్గి కాల్మ సి విఅనే మందు యొక్క శాంపుల్ తీసి టెస్టింగ్ నిమిత్తం హైదరాబాదు ల్యాబ్ కు పంపించడం జరిగింది. ఆ మెడిసిన్ నాణ్యత లేనిదిగా ల్యాబ్ నుంచి రిపోర్టు రావడంతో డ్రగ్ ఇన్స్పెక్టర్ జగిత్యాల హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎమ్మెస్ కళింగ హెల్త్ కేర్ అనే కంపెనీ యజమానిపై(వివేక్ కుమార్) డ్రగ్స్ మరియు కాస్మో స్టిక్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది. ఈ కేసులో వాదనలు విన్న మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీనిజ కంపెనీ యజమానికి నలభై వేల రూపాయలు 40 వేలు జరిమానా లేదా ఒక వారం జైలు శిక్ష విధించినట్లు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా కోరుట్ల వాసి తిరుపతి

**కోరుట్ల, ప్రభాతవార్త :**
మావోయిస్టు చీఫ్ ( కేంద్ర కమిటీ కార్యదర్శి) గా కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ బాధ్యత చేపట్టినట్లు తెలిసింది. మావోయిస్టు కేంద్రకమిటీ కార్యదర్శి నంబాళ్ళ కేశవరావు అలియాస్ బసవరాజ్ ఎన్ కౌంటర్ లో మరణించడంతో ఆయన స్థానంలో కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతికి బాధ్యతలు ఇచ్చినట్లుగా సమాచారం. అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటున్నా సమయంలో పోలీసులకు తనదైన రీతిలో సమాధానం చెప్పేందుకు మావోయిస్టులు సమావేశం ఏర్పాటు చేసుకొని సెంట్రల్ మిలటరీ కమిషన్ చీఫ్ గా, పొలిట్ బ్యూరో సభ్యునిగా పని చేస్తున్న తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.గతంలో సాయుధ ఉద్యమానికి నాయకత్వం వహించిన ముప్పాల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతిని కేంద్ర కమిటీ కార్యదర్శి బాధ్యతల నుంచి తప్పించి 2020లో కేంద్ర కమిటీ కార్యదర్శిగా నంబాళ్ళ కేశవరావు అలియాస్ బసవరాజ్ కు నాయకత్వ బాధ్యతలను అప్పగించిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియోనిపేట గ్రామానికి చెందిన నంబాళ్ళ కేశవరావు అలియాస్ బసవరాజ్ 2025 మే 21వ తేదీ వరకు కేంద్ర కమిటీ కార్యదర్శిగా పని చేసి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బస్తర్ డివిజన్



నారాయణపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో జరిగిన హోరాహోరీ కాల్పుల్లో మృతి చెందాడు. మావోయిస్టులు నిత్య నిర్బంధాన్ని ఎదుర్కొంటూ కేంద్ర, రాష్ట్ర పాలకుల నిఘాకు చిక్కకుండానే ఎట్టకేలకు మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజికి మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. కోరుట్ల పట్టణానికి చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ 1982 83లో ఇంటర్మీడియట్ చదువుతున్న క్రమంలో ఆర్ఎస్ యు చేసే కార్యకలాపాలకు ఆకర్షితుడై చురుకుగా పని చేస్తూ అధ్యక్షుని గా ఎన్నికయ్యారు. 1984లో నక్సల్స్ ఉద్యమ విస్తరణకు శ్రీకారం చుడుతున్న క్రమంలో నిర్బంధం పెరగడంతో ఇక్కడ నుండి కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ చదివేందుకు చేరాడు. ఈ దశలో పోలీసుల నిర్బంధకాండను తట్టుకోలేక అజ్ఞాతంలోకి వెళ్ళాడు. ఆ నాటి నుంచి నేటి వరకు అంచెలంచెలుగా మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి గా తిప్పిరి తిరుపతి ఎదిగాడు.




# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**భీమారం, ప్రభాతవార్త :**
భీమారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ టిఆర్ఎస్ నాయకులు చెక్కపల్లి రఘు బాబాయ్ గంగాధర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజా



బోస్ గారి తల్లి అమీనబి ఇటీవల అనా రోగ్యంతో మృతిచెందగా, బోయిని గంగ నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా, ఎండి రజక్ అనారోగ్యంతో మృతి చెందగా, ప్రమాదానికి గురైన గౌరిశెట్టి నరసయ్యను, చల్మెడ ఆసుపత్రిలో విజయవంతంగా గుండెకు శస్త్రచికిత్స చేసుకొని విశ్రాంతి పొందుతున్న గంగరాజును పరామర్శించి, అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. భీమారం మండలంలోని రాగోజిపేట గ్రామంలో పిట్టల లక్ష్మీ రాజన్నకు ప్రమాదవశాత్తు చేయి విరగగా, జాలి చిన్నరాజన్న కాలుకి శస్త్ర చికిత్స తీసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని తెలుసుకొని, జోగినపల్లి సుజిత్ రావు తండ్రి రాజేశ్వర్ రావు అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, కమ్మరిపేట్ గ్రామం కోటగిరి రాజశేఖర్ తల్లి లక్ష్మీ ఇటీవల గుండెకి శస్త్ర చికిత్స తీసుకోనీ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భీమారం తాజా మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణ రఘు, మాజీ ఉపసర్పంచ్ రాజు, మాజీ ఎంపీటీసీ రవీందర్ రావు, పల్లి అర్జున్, సీనియర్ నాయకులు అజిత్ రావు, ఆదిరెడ్డి, సీనియర్ నాయకులు అజిత్ రావు, నెలుట్ల ప్రభాకర్, రాజేశ్వర్ రెడ్డి,మకిలి దాసు,రాజేందర్, గాజోజీ చారి, ఆదిరెడ్డి, అహ్మద్ జలపతి రావు, పరమేష్, కృష్ణ, సురేందర్ రావు, లక్ష్మణ్, వెంకటేష్, రాకేష్, నాగరాజు, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేయడం మానుకోవాలి

**మోత్కురావుపేట చందుర్తి రోడ్డును వెంటనే పూర్తి చేయాలి**

**యూరియా విషయంలో రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది..**

**కలికోట సూరమ్మ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి**

**బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**



**భీమారం/మేడిపల్లి, ప్రభాతవార్త :** అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మోసం చేయడం మానుకొని ప్రజలకు సుపరిపాలన అందించాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు.మంగళవారం మేడిపల్లిభీమారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన గౌరవ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు గెలిచి 21 నెలలు గడుస్తున్న ఎన్నికల్లో సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో మాత్రం విఫలమవుతున్నారన్నారు. ఆ నాడు ఎలక్షన్ లో గెలిచిన మూడు నెలల్లోనే మోత్కురావుపేటచందుర్తి రోడ్డును పూర్తి చేసి బస్సులను నడిపిస్తానని హామీ ఇచ్చి గెలిచిన ప్రభుత్వ విప్ ఇప్పుడు కుంటి సాకులు చెబుతున్నారన్నారు. మోత్కురావుపేటచందుర్తి రోడ్డుకు అటవీ శాఖ భూమి అవసరం ఉండగా దానికి బదులుగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొనరావుపేట మండలం వెంకట్రావుపేట వద్ద భూమిని సేకరించి అధికారులకు అప్పగించామనీ కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోడ్డు ఎందుకు నిర్మాణం చేయడం లేదో ప్రభుత్వ విప్ సమాధానం చెప్పాలన్నారు. రాజలింగంపేట చెరువు కట్ట బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెగితే తాత్కాలికంగా 3లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేసి పూర్తి స్థాయిలో నిర్మాణం చేద్దామన్న క్రమంలో ప్రభుత్వం మారడంతో రాజలింగంపేట దేశాయిపల్లి వంతెన, చెరువు కట్ట నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్మించడం లేదని వెంటనే వంతెన నిర్మాణం పూర్తి చేసి ఇక్కడి రోడ్డును అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇక యూరియా విషయానికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతన్నకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. జగిత్యాల జిల్లాకు 30000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే... సుమారుగా 24070 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటివరకు వచ్చిందని, సుమారుగా 5930 టన్నుల యూరియా రాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనంగా రుజువు అయిందన్నారు. అలాగే కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేస్తామని కొబ్బరి కాయలు కొట్టారు. భూ సేకరణ విషయంలో చిత్తశుద్ధి లేక ప్రాజెక్టును పట్టించుకోక కాలయాపన చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమం లో భీమారం తాజా మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణ రఘు, మాజీ ఉపసర్పంచ్ రాజు, మాజీ ఎంపీటీసీలు రవీందర్ రావు, పల్లి అర్జున్, సీనియర్ నాయకులు అజిత్ రావు, ఆదిరెడ్డి, సీనియర్ నాయకులు అజిత్ రావు, నెలుట్ల ప్రభాకర్, రాజేశ్వర్ రెడ్డి, మకిలి దాసు, రాజేందర్, గాజోజీ చారి, ఆదిరెడ్డి, అహ్మద్ జలపతి రావు, పరమేష్, కృష్ణ, సురేందర్ రావు, లక్ష్మణ్, వెంకటేష్, రాకేష్, నాగరాజు, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

# కోరుట్ల లో ఘనంగా గణనాథుడి నిమజ్జన విజయోత్సవ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, ప్రశాంతంగా ముగిశాయి. ఈ నిమజ్జన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కోరుట్ల ఎమ్మెల్యే, ఆర్డిఓ, డిఎస్పీ, ఎమ్మార్వో, ఎంపీడీవో, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎంఈఓ, విద్యుత్ శాఖ ఎస్ఈ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నట్లు కమిషనర్ రవీందర్ అన్నారు. కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో విజయోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కృష్ణ చైతన్య, ఎస్ఐ చిరంజీవి, ఉత్సవ కమిటీ సభ్యులు జాల వినోద్, పుప్పాల నాగరాజ్ లతో పాటూ పలువురిని సన్మానించారు. అలాగే మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వందరోజుల ప్రణాళిక మంగళవారంతో పూర్తి కావడంతో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.



# కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడల ప్రారంభం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో ఈనెల 9 10 వ తేదీల్లో జరిపే కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ 14 ఇయర్స్ బాలికల పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, మండల విద్యాధికారి లక్ష్మీ నరసయ్య క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ పోటీల్లో 17 సంవత్సరాల కబడ్డీ లో ప్రథమ మేడిపల్లి, ద్వితీయ కొండాపూర్, 14 ఖో ఖో లో వల్లంపల్లి ప్రథమ, కొండాపూర్ ద్వితీయ స్థానాలు సాధించాయి. 14సంవత్సరల కబడ్డీ లో ప్రథమ వళ్ళంపల్లి, ద్వితీయ సన్ రైజర్ గెలుపొందాయి. వాలీబాల్ 14లో ప్రథమ సన్ రైజర్ పోరుమాళ్ళ, ద్వితీయ కల్వకోట, ఖో ఖో 17 లో వళ్లంపెల్లి, ద్వితీయ, మాడల్ స్కూల్ మేడిపల్లి నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్ రెడ్డి, నవీనరెడ్డి, బాచపాన్ స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ పుష్పలత, నిరంజన్, పీఈటీలు సురేష్, శ్యామ్, దయాకర్, లక్ష్మణ్, మల్లేశం లు పాల్గొన్నారు.



# రైతు బీమా చెక్కు అందజేత

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని యూసఫ్ నగర్ గ్రామానికి చెందిన దుండిగల నారాయణ అనే రైతు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో మరణించగా, ఆ రైతు కుటుంబానికి రైతు భీమా చెక్కును జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేష్ గౌడ్



అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జువ్వాడి నర్సింగ్ రావు, కృష్ణ రావు ప్రత్యేక చొరవ తీసుకోని వ్యవసాయ అధికారుల తో మాట్లాడి రైతు భార్య అయిన దుండిగల లత కు 5లక్షల రూపాయల చెక్కు ను త్వరగా మంజూరు చేయించి, అట్టి చెక్కును లబ్దిదారు ఇంటికి వెళ్లి స్వయంగా అందజేయాలని తెలపడంతో వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. చెక్కు మంజూరుకు కృషిచేసిన జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు లతో పాటు స్థానిక నాయకులకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గుగ్గిళ్ల ప్రియాంకసురేష్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే
# కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం

–ఎస్పై రమేష్




చందుర్తి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంట్రాక్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎస్పై రమేష్ అన్నారు, చందుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ ( మీకోసం పోలీస్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలు, సామాజిక సమస్యలు, సైబర్ నేరాల నేరాల నియంత్రణ కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా ఏపీకే యాప్ల ద్వారా జరిగే మోసాలకు ఎవరూ గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, తెలియని లింకులు క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్లను డౌన్లోడ్ చేయడం వలన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్ నంబర్లు మోసగాళ్లకు వెళ్లిపోతున్నాయన్నారు, ఫోన్ ద్వారా ఓటీపీ లు అడిగే వారు, బ్యాంకు ఉద్యోగులమని చెప్పే మోసగాళ్లపై నమ్మకం ఉంచవద్దని, ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా యాప్ల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. యువత గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు, ఇవి వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని దెబ్బతీసేలా చేస్తాయని హెచ్చరించారు. విద్య, ఉపాధి వైపు దృష్టి పెట్టి సక్రమమైన మార్గంలో ముందుకు సాగాలని కోరారు,గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సామాజిక సమస్యలను చొరవ తీసుకుని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెడల్స్ అందజేత

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:




జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ కళాశాల విద్యార్థులు ఎండి. రహమాన్, ఎండి. అరాఫత్, కె. అనిత లకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. డ్రగ్స్ కు బానిస కావద్దని వారు తీసిన షార్ట్ ఫిలిమ్ కు విశేష స్పందన వచ్చిందన్నారు. సే నో టు డ్రగ్స్ ప్రోగ్రాంలలో భాగమైనందుకు విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాంటి డ్రగ్స్ కమిటి కన్వీనర్ సి. రాజ్ కుమార్, సభ్యులు డా. రవి, ఎల్. రవీందర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

డీసీఎం వ్యాన్ లో ఎద్దులను తరలిస్తుండగా మండలంలోని చిల్వకోడూరు వద్ద పోలీసులు పట్టుకున్నారు.డీసీఎం వాహనం లో నిజామాబాద్ కు 19 ,ఇతర వాహనం లో జగిత్యాలకు 5 ఎద్దులను తరలిస్తుండగా అనుమతికి మించి ఉండడంతో చిల్వకోడూరు వద్ద ఎస్పై కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యం లో పట్టుకున్నారు. ఎద్దులను తాటిపల్లి లోని గోశాలకు తరలించి. ఎద్దులను తరలిస్తున్న నిందితుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్పై తెలిపారు.

# చల్లూరు పాఠశాలకు నీటి ప్లాంట్ అందజేసిన లైన్స్ క్లబ్

వీణవంక, ప్రభాత వార్త:




వీణవంక మండలంలోని చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కరీంనగర్ కు చెందిన లైన్స్ క్లబ్ కాళేశ్వరి వారు 100 లీటర్ల సామర్థ్యం గల ఆర్ఓ నీటి ప్లాంట్ అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ గవర్నర్ కోదండ రామయ్య, క్లబ్ ప్రతినిధులు అనురాధ, సరిత, డాక్టర్ సౌమ్య, రాధిక తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంపత్ కుమారాచార్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన క్రీడాకారులు

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మంగళవారం జిల్లా కేంద్రానికి చెందిన పలువురు క్రికెట్ క్రీడాకారులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సెప్టెంబర్ 21 నుండి 28 వరకు నిర్వహించే జగిత్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోస్టర్ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జగిత్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు యాకుబొద్దీన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎం పోస్టు మంజూరు చేయాలి

స్టేట్ టీచర్స్ యూనియన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి వరకు అప్ గ్రేడ్ కాబడి ఇంతవరకు హెచ్.ఎం. పోస్ట్ మంజూరు గాని పాఠశాలలకు వెంటనే జీహెచ్ఎం గ్రేడ్ 2 పోస్ట్ మంజూరు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జిల్లా శాఖ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఎస్టీయు రాష్ట్ర సంఘం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారికి మంగళ వారం వినతి పత్రం సమర్పించినట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి పాఠశాలలు 300 వరకు, జగిత్యాల జిల్లాలో 11 పాఠశాలలు ఉన్నట్లు వారు పేర్కొన్నారు.అలాంటి పాఠశాలలకు అన్ని సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కూడా మంజూరు చేయాలని వారు వివరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపనున్నట్లు పాఠశాల విద్యా సంచాలకులు ఎస్ టి యు సంఘానికి స్పష్టమైన హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

మన భాషా సంస్కృతిని నలుదిశల వ్యాపింప చేయడం కోసం తన సాహిత్యం తో నిరంతరం శ్రమించిన తెలంగాణ కవితా పితా మహుడు కాళోజీ నారాయణ రావు అని కళాశ్రీ అధినేత గుండేటి రాజు కొనియాడారు.మంగళవారం రోజున స్థానిక దేవిశ్రీ గార్డెన్ జగిత్యాలలో కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం ఏర్పాటు చేసిన స్వర్గీయ కాళోజీ జయంతి వేడుకల్లో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కవులు కవయిత్రులు కాళోజీ సాహిత్యంపై కవితా గానం ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, రుద్రగి కమల, రుద్రగి రమాదేవి, రాధా,మద్దెల ప్రభాకర్, సవిత కంకటి, డాక్టర్ శ్యామ్ సుందర్, ఓదెల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

బీర్పూర్-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన 15 మంది ఉపాధ్యాయులను మరియు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి అవార్డు గ్రహీత ఉపాధ్యాయులను మేమెంటో, సర్టిఫికెట్, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు మండల విద్యాధికారి నాగభూషణం తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలం నుండి ఎంపిక కాబడిన 15 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు 1) ఏ.ఉస్కూల్ అసిస్టెంట్ జడ్పీహెచ్ఎస్ తుంగూరు,2) కే. లక్ష్మీ నరసయ్య పి.ఎం.శ్రీ జడ్పీ.హెచ్.ఎస్ బీర్ పూర్, 3)బి.నరేష్ స్కూల్ అసిస్టెంట్ జడ్పీ.హెచ్.ఎస్ నర్సింహులపల్లి, 4)ఎస్. అనురాధ స్కూల్ అసిస్టెంట్ జడ్పీ.హెచ్.ఎస్ కోల్వాయి, 5)ఎం.మోనిక స్కూల్ అసిస్టెంట్ జడ్పి.హెచ్.ఎస్ కోల్వాయి6) ఎం.హేమలత ఎల్.ఎఫ్. ఎల్ హెచ్.ఎం.ఎం.పి.పి.ఎస్ తుంగూరు. 7)ఎస్.మంజుల ధరణి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పి.ఎం.శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ బీర్ పూర్,8)ఎస్. శ్రీనివాస్ ఎస్.జీ.టి,ఎమ్.పి పి.ఎస్ కందెనకుం9)కే.ప్రకాష్ ఎస్.జి.టి, ఎం.పి. యు.పి.ఎస్, తాళ్ల ధర్మారం 10)ఎం.నాగరాణి ఎస్.జి.టి జడ్పి.హెచ్.ఎస్ నర్సింహులపల్లి 11)వి.అనిల్ ఎస్.జి.టి ఎం.పీ.పీ.ఎస్ రంగసాగర్ 12)బి.స్వరూప ఎస్.జి. టి, పి.ఎం.శ్రీ ఎం.పీ.పీ.ఎస్ బీర్పూర్13) బి.రజిత ఎస్.జి.టి ఎం.పీ.పీ.ఎస్ తుంగూర్14) కె.సిరి చందన ఎస్.జి.టి ఎం.పీ.పీ.ఎస్ ,జి.పి బీర్పూర్ 15)కే శిరీష ఎస్.జి.టి ఎం.పీ.పీ.ఎస్ ఇంద్ర నగర్ కాలనీ నర్సింహులపల్లి. మండలము నుండి ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైనారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలందరికీ బీర్పూర్ మండల విద్యా వనరుల కేంద్రం తరఫున శుభాకాంక్షలు తెలుపుతు మండల అధికారులు, ఎంపీడీవో భీమేష్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ ఐ రాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యరాజ్, మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సిరువ నాగభూషణం , మండల అధికారులు మాట్లాడుతూ మండలంలోని ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులే అని అన్ని రంగాలలో ప్రముఖులను తయారు చేసే ఒకే ఒక్కరు ఉపాధ్యాయులని తెలిపారు. ఎలాంటి వారినైనా విద్యాబుద్ధులు నేర్పి గొప్ప స్థాయికి చేర్చగలిగిన శక్తి ఒక ఉపాధ్యాయులకు మాత్రమే సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మృతుని కుటుంబానికి లక్ష రూపాయల చెక్కు అందజేత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రమాదవశాత్తు మరణించిన గంద్ర వంశీధర్ రావు (గొర్రెగుండం)కుటుంబ సభ్యులకు మంగళవారం వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల ద్వారా 1 లక్ష ఇన్సూరెన్స్ చెక్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావుప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు ,ఉపాధ్యక్షులు బండారి దివాకర్ రావు, సురిగినేని కమలాకర్ రావు కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు ,ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు:మేన్నేని సురేందర్ రావు ,తాండ్ర అనిల్ రావు , యాచమనేని అజయ్ రావు, మేన్నేని ప్రవీణ్ రావు, పునుగోటి సురేందర్ రావు మరియు నేషనల్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ అధికారి గంద్ర రామేశ్వర్ రావు పాల్గొన్నారు.

## రైతుల భవిష్యత్తుకు కొత్త దిశ

- అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగు

-పూడూరులో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించేందుకు అధిక సాంద్రత పద్ధతి ప్రత్తి సాగు శ్రేయస్కరం అని కరీంనగర్ జిల్లా ఏరువాక కేంద్రం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కొడిమ్యాల మండలం పూడూరు రైతు వేదికలో అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ డా. హరికృష్ణ అధ్యక్షత వహించి రైతులకు సూచనలు చేశారు. పత్తి పంటలో ఆధునాతన సాంకేతికత వినియోగం తప్పనిసరి అని హెచ్‌డిపిఎస్ పద్ధతి ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు, అధిక లాభాలు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించి నానో యూరియా వాడకం అలవాటు చేసుకోవాలని, ఇది పర్యావరణానికి మేలు చేసి అధిక దిగుబడులు సాధించడానికి తోడ్పడుతుందని అన్నారు. జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు కూడా దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందగలరని సూచించారు. డా. రాజేంద్ర ప్రసాద్ వరి, పత్తిలో తెగుళ్ల నియంత్రణపై సూచనలు ఇచ్చారు. డా. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు యూట్యూబ్, కిసాన్ సారథి టోల్ ఫ్రీ నెంబర్లు (14426 / 1800 123 2175) వినియోగించి ఎప్పటికప్పుడు కొత్త సమాచారాన్ని పొందాలని సూచించారు.

## విద్యానగర్ రామాలయంలో శ్రీ మద్భగవద్ శిక్షణ తరగతులు



జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం విద్యా నగర్ లోని ఎడ్లంగడి రామాలయంలో శ్రీ మద్భగవద్ గీతా శిక్షణ తరగతులు మంగళవారం రోజున శ్రీ వేముల రాంరెడ్డి, గాయత్రీ పరివార్ నిర్వాహకులు ప్రారంభించారు. విద్యా నగర్ లోని మాతలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఈనాటి కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ సురేందర్, ధర్మకర్త డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఆలయ అర్చకులు రంజిత్ కుమార్ ఆచార్య, వికాస తరంగిని పొట్లపెల్లి జమున నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన టిడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:




తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇమ్రాన్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో వినాయక నవరాత్రులు, నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడం పట్ల మహమ్మద్ ఇమ్రాన్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు



మెట్ పల్లి,ప్రభాతవార్త:

ప్రజాకవి,పద్మవిభూషణ్ కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. తెలంగాణ భాష,యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు అని కొనియాడారు. అనంతరం కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ఇందిరమ్మ చీరలు సిద్ధం

### -మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు భవితరాణి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచులు చిన్నలు పెద్దలు కలిసి ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి మహిళ లబ్ధిదారికి రెండు ఇందిరమ్మ చీరలు ఉచితంగా ఇవ్వనున్నట్లు, చీరలు సిద్ధంగా ఉన్నా యని మహిళా కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షురాలు అందే భవితరాణి అన్నారు. ఈసందర్భంగా మంగళవారం ఆమె పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ..మహిళలకు చీరల పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల చేనేత కార్మికుల చేత 65 లక్షల చీరల తయారీకి ఆర్డరు ఇచ్చింది అన్నారు. మొత్తం రూ. 318 కోట్ల ఖర్చుతో దాదాపు 9 కోట్ల మీటర్ల బట్ట తయారీకి అనుమతి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇప్పటికే 36 లక్షల చీరలు సిద్ధం అయ్యాయని,సెప్టెంబర్ 15వ తేదీ లోపు ఉత్పత్తి పూర్తి చేయనున్నారని పేర్కొన్నారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమంతో తెలంగాణ ఆడపడుచులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంత గౌరవం ఉందో దీనితో రుజువైందని ఆమె అన్నారు. బతుకమ్మ చీరల పంపిణీ తో సిరిసిల్ల చేనేత కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి లభిస్తుందని భవితరాణి తెలిపారు.

## నాగార్జున డైరీ 15 లక్షల ఆర్థిక సహాయం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



తమ సంస్థలో డ్రైవర్ గా పనిచేసి ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందిన మూల రాకేష్ కుటుంబానికి మంగళవారం నాగార్జున డైరీ యాజమాన్యం 15,00,000 రూపాయల బాండును అందజేసినట్లు డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు తెలిపారు. మూల రాకేష్ డైరీలో పాల వాహనం నడిపే వాడని, ఇటీవల విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మృతి చెందాడని, మృతుడు రాకేష్ కుమార్తె మూల శాన్వి పేరుపై పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి బాండ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున డైరీ ఏజీఎం ఆకునూరి సుధాకర్, సిసిఎం మల్లారెడ్డి, సూపర్ వైజర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన మెట్‌పల్లి ప్రాంత కరాటే విద్యార్థులు




మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన మెట్‌పల్లి ప్రాంత కరాటే విద్యార్థులు. మంగళవారం రెవెన్యూ గార్డెన్ కరీంనగర్ జిల్లా లో ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫూ బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆర్గనైజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా మెట్పల్లి ప్రాంతం నుండి 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో మెట్‌పల్లి ప్రాంతానికి చెందిన 18 మంది కరాటే విద్యార్థులు వివిధ విభాగాల్లో 10 బంగారు పథకాలు, 4 వెండి పథకాలు, 4 కాంస్య పథకాలు గెలుపొందారు. అలాగే అత్యధిక బంగారు పథకాలు సాధించినా నవీన్ మాస్టర్ కరాటే అసోసియేషన్ కు ఓవరాల్ ఛాంపియన్ షిప్ కప్ కైవసం చేసుకున్నారు. అనంతరం టోర్నమెంట్ ప్రధాన జడ్జ్ రాజమల్లు మాస్టర్,ఆర్గనైజర్ శ్రీనివాస్ గార్ల చేతులమీదుగా విద్యార్థులకు పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేసారు. వివిధ జిల్లాల నుండి 400 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారని జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగారాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, వాగ్దేవి డిగ్రీ కళాశాల చైర్మన్ కృష్ణ డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు,టోర్నమెంట్ చీఫ్ ఆంగ్నైజర్ శ్రీనివాస్, ప్రభాకర్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్,కరాటే మాస్టర్లు నవీన్, విశ్వ తేజ కరాటే విద్యార్డులు తదితరులు

## సిర్పూర్‌లో సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ



మల్లాపూర్ ప్రభాతవార్త:

సనాతన ధర్మ పరిరక్షకులు, బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్...మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో మంగళవారం బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. భోగ్ బండర్, ప్రాణప్రతిష్ట సేవలాల్ మహారాజ్ ధర్మ గురువు శ్రీ ఆడే ప్రేమ్ మహారాజ్ గారి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకులు, బంజారాల గురువు, ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ హిందూ ధర్మాన్ని, ఆధ్యాత్మిక, ధార్మిక పరంపరాగతమైన విలువలను, విశిష్టతను హిందువులకు, బంజారాలకు తెలియజేసి వారిని ఉద్ధరింపజేశారని, సాక్షాత్ భగవంతుడే బంజారాలను ఉద్దరించడానికి సేవాలాల్ మహారాజ్ రూపంలో అవతరించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా గోవింద్ నాయక్ మాజీ సర్పంచ్,అల్ ఇండియా బంజారా సేవ సంఘ్, ఏ ఐ బి యస్ యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు,నునావత్ రాజు టి జి యు యస్ జిల్లా అధ్యక్షులు, నునావత్ గోవింద్ నాయక్, భూక్యా ధర్మ నాయక్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీలు దేవ మల్లయ్య, ఎల్లెల జలపతి రెడ్డి, తోట శ్రీనివాస్, ఏనుగు రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పాలత నర్సయ్య, నల్ల బాపు రెడ్డి, కోరుట్ల రాములు, పేటపర్తి లక్ష్మి అశోక్, తిరుపతి, విఠల్ నాయక్, గంగ్య నాయక్, గంగాచంద్, భూక్యా తిరుపతి, మల్లేష్ , భీమ్ రాజ్ పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ నారాయణరావు గారు చేసిన సేవలు చిరస్మరణీయం అని ఎస్పీ మహేష్ బి గితే అన్నారు . కాళోజీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కాళోజీ గారి చిత్రపటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పూల మాల వేసి ఘనమైన నివాళులర్పించరు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని,తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని,తెలంగాణ భాషా పరిరక్షణకు



కృషి చేయడంతో పాటు తన కవితల ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు.భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ గారి స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, సి.ఐ మధుకర్, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ జి.నగేష్ మంగళవారం ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు గాలిపెల్లి గ్రామ బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాల పనితీరుతో పాటు మధ్యాహ్న భోజన నిర్వహకులతో సంభాషించి అనుసరిస్తున్న విధానాలను అభినందించారు.సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులు,ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేసుకున్న మౌలిక వసతులు కల్పనతో పాటుగా పాఠశాలలోని పదో తరగతి విద్యార్థిని విద్యార్థులతో ముఖాముఖి సంభాషిస్తూ భావి భారత నిర్మాణంలో విద్యార్థులే కీలకమని అన్నారు.ఉజ్వల భవిష్యత్తుకు రెట్టింపు ఉత్సాహం తో కృషి



చేయాలని సూచించారు. రాబోయే కాలంలో పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడానికి మరింత కష్టపడుతూ ఉపాధ్యాయులను సంపూర్ణంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమలతో పాటు ఉపాధ్యాయులు మహేష్ చంద్ర,రమణారెడ్డి, మధుసూదన్ రావు,లత, సునీత,సరిత,ఫయాజ్ మహమ్మద్,సుజాత,దేవిలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త




సీజనల్ వ్యాధుల జాగ్రత్తగా ఉండాలని వైద్యాధికారి రమేష్ పేర్కొన్నారు.మండలములోని వరద ప్రభావిత ప్రాంతమైన గాలిపల్లి గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆదేశాల మేరకు పల్లె దవాఖాన ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.శిబిరంలో 76 మందికి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా గాలిపల్లి పల్లె దవాఖాన పరిధిలోని 5 గ్రామాల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రజలందరు నీరు నిల్వ ఉండకుండా ప్రతిరోజూ డ్రై డే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అలాగే వ్యక్తిగత శుభ్రత పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గాలిపల్లి పల్లె దవాఖాన ఏ ఎన్ ఎం కవిత, ఆశాలు భారతి,లక్షి ్మ,సరిత, ప్రజలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మానసిక ఆరోగ్యంపై గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో మంగళవారము అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బాల బాలికలకు సామాజిక భావోద్వేగ పరిస్థితులకు సంబంధించి, మానసిక ఆరోగ్యం పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వసంత, సిహెచ్ఓ రమేష్, రాజేశ్వరి, వైద్య సిబ్బంది తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో పంచాయతీ రాజ్ , మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులు గ్రామీణ ప్రాంతాల్లో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించారు. మన జిల్లాలో 26 గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణం ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ముందుగా రెండు వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న ఆవాసాలకు మొదటి ప్రాధాన్యతగా, 1500 జనాభా ఉన్న ఆవాసాలకు తదుపరి ప్రాధాన్యతగా జిపి భవన నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. సిరిసిల్ల వేములవాడలో కోటి 28 లక్షల రూపాయలతో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ క్రింద జిల్లాకు మంజూరైన 7 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ గ్రౌండ్ వచ్చేసి పూర్తిచేయాలని అన్నారు. జిల్లాలోని నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలలో సెగ్రిగేషన్ షెడ్డు ఉపాధి హామీ నిధులతో నిర్మించాలని అన్నారు. జల్ జీవన్ మిషన్ పథకాలను వినియోగించుకుంటూ అవసరమైన కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేస్తూ ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో 100 శాతం టాయిలెట్ , త్రాగునీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ శేషాద్రి, డిడబ్ల్యు ఓ లక్షీ ్మరాజ్యం, ఈ ఈ పి ఆర్ సుదర్శన్ రెడ్డి డిపిఓ షరీఫుద్దీన్ ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజా కవి కాళోజీ నారాయి ుణరావు సేవలు మరువల ేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పేర్కొన్నారు. కాళోజీ నాం ాయణరావు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్!! హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాళోజీ చిత్ర పటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్ డీవైఎస్ఓ రామ్ దాస్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత కలెక్టరేట్ ఏవో రామిరెడ్డి, అన్సర్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ఈనెల 13న జరిగే జాతీయ మెగా లోక్ ఆదాలత్ కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షి దారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని ,డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు మంగళవారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో పాటు మండల పరిధిలోని దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహా పెద్ద కవి కాళోజి అని కొనియాడారు. ప్రతి విద్యార్థి ఆయన స్ఫూర్తిగా ముందుకు వెళ్లాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులతో పాటు అధ్యాపక ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చేప పిల్లలకు బదులుగా డబ్బులు అందజేయాలని సీఎంకు లేఖ రాసిన జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



రాష్ట్రంలో మత్స్య కారులకు చేప పిల్లలకు బదులుగా, వాటి విలువను నగదు డబ్బుల రూపకంగా పంపిణీకి చెయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంగళవారం లేఖ రాసిన మాజీమంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో మత్స్యకారులకు వారి వృత్తిపరంగా ప్రోత్సాహకానికి మత్స్య పారిశ్రామికసొసైటి పరిధులలో ఉన్నటువంటి రాష్ట్రంలోని చెరువులు కుంటల విస్తీర్ణతను పరిగణలోకి తీసుకొని విత్తనానికి సంబంధించిన చేప పిల్లలను పంపిణీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి జూలై మాసంలో టెండర్లు పిలువగా సంబంధిత చేప పిల్లల పంపిణీ సంబంధించిన కాంట్రాక్టర్స్ అందరు కుమ్మక్కు అయి పంపిణీ నిబంధనలు నడలింపచేసేవిధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం లో భాగంగా ఎవరూ కూడ పాల్గొనకపోవడంతో వాయిదా పడడం ఇప్పటికి వరకు కూడా టెండర్ ప్రక్రియ పూర్తి కాలేదని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు అన్ని ఆంధ్రప్రాంతంలోనే అత్యధికంగా ఉండటముతో టెండర్ ప్రక్రియలో కూడ ఆంధ్ర ప్రాంత కాంట్రాక్టర్స్ టెండర్ ప్రక్రియలో ఆధిపత్యం పార్టిసిపేటాంట్ కుమ్మక్కు అయే అవకాశం ఏర్పాడుతుందని ఇట్టి చేప పిల్లల పంపిణీకి సంబంధించి ఇప్పటికే జాప్యం కావటానికి తోడు చేప పిల్లల పంపిణీలో నాణ్యతా ప్రమాణాలు పాటింపబడేవిధంగా చేప సైజ్ చెరువులలో చేప పిల్లల పంపిణీకి సంబంధించిన నాణ్యత, సైజ్ సంఖ్య లెక్కకు సంబంధించి నిబంధనలు పాటిం పచేయటం కష్టసాధ్యమని ఈ పరిస్థి తులలో చెరువులలో చేప పిల్లల పంపిణీకి సంబంధించి రాష్ట్రప్రభుత్వం మత్స్యశాఖ ప్రత్యక్షంగా చేప పిల్లల పంపిణీకి బదులు వాటి విలువకు అనుగుణంగా చెరువు విస్తీర్ణతను పరిగణలోకి తీసుకొని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు నగదు రూపకంగా నిధులు కల్పించినచో ఏ విధమైన అవకతవకలకు అవకాశాలు లేకుండ మధ్య దళారులు కాంట్రాక్ట్ వ్యవస్థ జోక్యాన్ని నిలువరిం పబడే విధంగా ప్రభుత్వ శాఖ ఫిషరీస్ డిపార్ట్మెంట్ ద్వారా ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ లకు ప్రత్యక్షంగా నగదు రూపకంగా నిధులు సమకూర్చినట్లయితే ఆశించిన ఫలాలు పొందే అవకాశముం టుందని రాష్ట్ర ప్రభుత్వంఇట్టి విత్తన చేప పిల్లల సేకరణకు, దాదాపు రూ.100 కోట్లతో, ఈ సెప్టెంబర్ నెలలో తిరిగి టెండర్ ప్రక్రియ చేపట్టే ప్రక్రియలో మధ్య దళారుల వ్యవస్థను తొలగించే విధంగా నగదు రూపకంగా నిధులు పంపిణీ చేసినచో ప్రభుత్వం ఆశించిన ఫలితాలు పొందే అవకాశం ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ దిశగా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు

# లక్షల ఆదాయం ఉన్నా అభివృద్ధికి నోచుకోని నల్లగొండ నరసింహస్వామి దేవస్థానం

## -వినతిపత్రం సమర్పించిన బిజెపి నేత అక్కపెల్లి రవీందర్

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని అతి ప్రాచీన దేవాలయంగా పేరుగాంచిన నల్లగొండ శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం అభివృద్ధికి నోచు కోక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని మండల బిజెపి మాజీ అధ్యక్షులు, జిల్లా ఆర్థిక అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్ కరీంనగర్‌లోని ఉమ్మడి అసిస్టెంట్ ఎండోమెంట్స్ అధికారి సుప్రియకు వినతి పత్రం సమర్పించారు. 2012లో రూ.46 లక్షల నిధులు కేటాయించి గుట్టపైకి ఘాటు రోడ్డు నిర్మాణం చేపట్టినా సగం వరకు మాత్రమే పనులు పూర్తయ్యాయని, రహదారికి వీధిదీపాల ఏర్పాటు లేకపోవడం వల్ల భక్తులు రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా, దేవాలయానికి కోట్ల విలువైన భూములు ఉన్నప్పటికీ సరైన పర్యవేక్షణ లేక ఆక్రమణలకు గురవుతున్నాయన్నారు. నల్లగొండ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి 13.13 ఎకరాలు, కొడిమ్యాల వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి 2.20 ఎకరాలు, నమిలకొండ దేవస్థానానికి 10 ఎకరాల భూములు ఉన్నప్పటికీ అవి కాగితాలపై మాత్రమే మిగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయ భూములపై వెంటనే విచారణ జరిపి, హద్దులు నిర్ణ యించి, ఎవరి ఆధీనంలో ఉన్నాయో తహసీల్దార్ కార్యాలయం మరియు దేవస్థానం నోటీసుబోర్డులపై ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. లక్షల ఆదాయం వచ్చినా అభివృద్ధి కనిపించని స్థితి.. దేవాలయ భూములపై స్పష్టత రాకపోతే భక్తుల విశ్వాసానికి పెద్ద దెబ్బ తగులుతుందని అక్కపెల్లి రవీందర్ వినతిపత్రంలో తెలిపారు.

# నాణ్యత పాటిస్తూ భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యటించి పంచాయతీ భవన నిర్మాణ పనులను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు అనంతరం కండ్లపెల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈ జిఎస్ ద్వారా మంజూరైన అంగన్వాడీ కిచెన్ షెడ్ పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇంజనీరింగ్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ఎంపీడీవో రమాదేవి తహసిల్దార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# అట్టహాసంగా ప్రారంభమైన 18 పురాణాలు

## -18 రోజులపాటు కొనసాగనున్న అష్టాదశ పురాణం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీత భవన్ లో ప్రముఖ పౌరానికులు మంచిర్యాల వాస్తవ్యులు బ్రహ్మశ్రీ బుర్ర భాస్కర శర్మ గారిచే శ్రీమత్ అష్టాదశ పురాణ జ్ఞాన యజ్ఞం అట్టహాసంగా జరుగుతుంది. 18 పురాణాలను 18 రోజులపాటు రోజుకు ఒక పురాణం చొప్పున 18 రోజుల పాటు చెప్పనున్నట్లు ఆచార్యులు బుర్ర భాస్కర్ శర్మ తెలిపారు. నిర్వాహకులు గంప రజిని, నార్ల రజిని, పాత రాధ, ఈ ముగ్గురితోపాటు, ఇంకా కొందరు మహిళలు తోడై శ్రీమద్ అష్టాదశ పురాణ జ్ఞాన యజ్ఞం నడిపిస్తున్నట్లు తెలిపారు. బుర్ర భాస్కర శర్మ గారు పురాణాలను చెబుతూ ఉంటే, శ్రోతలు రోజుకు 8 గంటల పాటు మంత్రముగ్ధులై పురాణాన్ని వినడం కనిపిస్తుంది. మాతలు భక్తులచే గీత భవన్ హాలు కిక్కిరిసిపోయింది. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు గంపరజిని, నార్ల రజిని,పాతరాధ, మరియు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**-ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు**

**-కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో మంగళవారం ప్రజాకవి, పద్మవిభూషణ్,స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ . జిల్లా కలెక్టర్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాకవి కాళోజీ సేవలు, తెలంగాణ ఉద్యమానికి చేసిన కృషి, ఆయన రచనలు తెలంగాణ సంస్కృతి, స్వేచ్ఛ, సమానత్వాన్ని ప్రతిబింబించాయని తెలిపారు. తెలుగు భాషా మాధుర్యం, సంపద, సంస్కృతి కలిగిన భాష అని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాళోజీ జయంతి సందర్భంగా ప్రతియేటా సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుని, రాష్ట్రానికి చెందిన సాంస్కృతిక కళాకారులను గుర్తించి ప్రభుత్వం పురస్కారాలు అందిస్తుందని తెలిపారు."అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు, సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా " అని అన్నారు కాళోజీ. తెలుగు భాషపై అమితమైన ప్రేమను కలిగినటువంటి కాళోజీ ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి.సి వెల్ఫేర్ అధికారిణి జి.సునీత, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, డిపివో మదన్మోహన్ తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**



జాతీయ మెగా లోక్ అదాలత్ ఈనెల 13న ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షి దారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని ,డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# పెన్షనర్స్ ఆధ్వర్యంలో కాళోజీ జయంతి వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



కాలాన్ని ఆయుధంగా మార్చుకొని తన కవిత్వం,రచనల ద్వారా ప్రజలకు చైతన్యము కలిగించిన మహనీయుడు మహ కవి కాళోజీ అని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.మంగళవారం సంఘ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ 111వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఊపిరి గా జీవించిన కాళోజీ జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. పుట్టుక నీది,చావు నీది,బతుకంతా దేశానిది అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలుగు భాష,సాహిత్య సేవకు అంకితం చేయడమే కాకుండా ,వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకించి ,అణచివేత,అన్యాయాలపై ధిక్కార స్వరం వినిపించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి,సహ అధ్యక్షుడు బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాష్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,ఎం.డి.యాకూబ్, విజయ లక్ష్మీ,కరుణ పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం

**62 మందికి రూ.19.97 లక్షల విలువ చేసే చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**



ప్రభుత్వ వైద్యపరమైన ఇబ్బందుల్లో ఉన్న పేదలకు చేదోడు వాదోడుగా ఉండాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు.మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 62 మందికి 19.97 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులతోపాటు మరో 17 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయడం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యమని,అందులో భాగంగానే సీఎంఆర్ఎఫ్ నుంచి సహాయాలు అందజేస్తున్నదని వివరించారు.వైద్యం కోసం ఖర్చు పెట్టిన మొత్తాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఇవ్వలేకున్నా కొంత మేరకు ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తున్నదని ఆయన వివరించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం,200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం దారులకు ఉచిత విద్యుత్తు, చౌకధరల దుకాణాల ద్వారా దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం పంపిణీ అందజేస్తూ పేదల కడుపులు నింపుతున్నామన్నారు.ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఆదరణ చూపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్,బ్లాక్ కాంగ్రెసి అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, అనభేరి రాధాకిషన్ రావు, చింతల లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, జి.సంపత్ రెడ్డి, గుంటి మల్లేశ్, పెంట వినోద్ కుమార్, కాసర్ల సంపత్, వీర చంద్రారెడ్డి, కంది అశోక్ రెడ్డితోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో క్రీడా పోటీలు ప్రారంభం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**



విద్యార్థులకు ప్రాథమికదశ నుండే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని,వివిధ పోటీలో పాల్గొనేందుకు అవకాశాన్ని కల్పించాలని తుమ్మ ఆనందం,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ మండల స్థాయి అండర్ 14,17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు...విద్యార్థులు క్రీడలలో పాల్గొనడమే కాకుండా వాటిలో విజయం సాధించడమే లక్ష్యంగా సాధన చేసి అగ్రగామిగా ఉండాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడలను ఎంపిక చేసుకోవాలని వాటిలో పాల్గొని శారీరకంగా, మానసికంగా దృఢంగా కావాలని సూచించారు.విద్యార్థులకు క్రీడల ద్వారా ఎన్నో లాభాలు చేకూరుతాయని ముఖ్యంగా వారికి ఎదురవుతున్నటువంటి ఒత్తిడిని సులభంగా ఎదుర్కోవడమే కాకుండా విజయాల పట్ల మార్గాలను సుగమం చేసుకోవచ్చున్నారు.విద్యార్థులకు ఇష్టమైనటువంటి క్రీడ రంగాలలో నిపుణులైనటువంటి వ్యాయామ ఉపాధ్యాయులచేత శిక్షణ ఇప్పించడమే కాకుండా తగిన వనరులను కల్పించడం ద్వారా వారు విజయాలను సాధిస్తారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ప్రారంభానికి ముందు వారు క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఎంపిక పోటీలలో గెలుపొందిన వారు జిల్లా స్థాయిలో ఆడతారని చెప్పారు.ప్రారంభోత్సవంలో భాగంగాఅండర్14,17 పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబు శ్రీనివాస్,పెట జిల్లా అధ్యక్షుడు గిన్నె శ్రీనివాస్,శ్రీనివాస్,ఈ.హరీష్,బి. వేణుగోపాల్, పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడాకారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రజాకవి, పద్మవిభూషణ్ గ్రహీత కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాళోజి చేసిన కృషిని,నిజాంకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటాలను కొనియాడారు. ఆయన గొప్ప ప్రజాకవి మాత్రమే కాకుండా, ప్రజల పక్షాన నిలబడిన ఒక ఉద్యమకారుడని అన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 9ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డీసీపీలు వెంకటరమణ,భీం రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ (అడ్మిన్), శ్రీధర్‌రెడి (వెల్ఫేర్)తోపాటు మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## ఎల్ఎండి 2గేట్లు ఎత్తివేత

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**



కరీంనగర్ లోయర్ మానేరు జలాశయానికి సుమారు 8 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండడం, ఇప్పటికే 24.034 టీఎంసీల కెపాసిటీ గల డ్యామ్ నీటిమట్టం 23.516కు చేరుకోవడంతో మంగళవారం రెండు గేట్లు ఒక అడుగు మేర ఎత్తి 4000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. నీటి విడుదల కార్యక్రమాన్ని కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సిపి గౌస్ ఆలం లతో కలిసి ప్రారంభించారు. ముందుగా పూజ కార్యక్రమం ప్రారంభించి స్విచ్ ఆన్ చేసి నీటి విడుదలను ప్రారంభించారు.తాగు,సాగునీటి కొరత లేదు: ఎమ్మెల్యే రాష్ట్రంలో వచ్చే ఏడాది సాగు,తాగునీటి కొరత లేదని మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎగువ నుంచి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో రెండు గేట్లు తెరిచి నాలుగు వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో పంటలు సమృద్ధిగా పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు ఎల్ఎండి 920 అడుగుల నీటిమట్టానికి గాను 919.40 అడుగులకు చేరిందన్నారు.మొత్తం 7642 ఇన్ఫ్లో వస్తుండగా స్పిల్ వే ద్వారా 4 వేల క్యూసెక్కులు, కాకతీయ కెనాల్ కు ఐదువేల క్యూసెక్కులు నీటి విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

# కరీంనగర్ వార్త



## తేజస్ అకాడమీ విద్యార్థికి రాష్ట్రస్థాయి అవార్డు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**



నిర్మల్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన 6వ తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025 (సబ్ జూనియర్,జూనియర్ బాలురు బాలికల విభాగాల్లో) పోటీల్లో కరీంనగర్ తేజస్ డిఫెన్స్ అకాడమీ చెందిన విద్యార్థి తేజస్ అవార్డు సాధించినట్లు ఒక ప్రకటనలో మంగళవారం కళాశాల యాజమాన్యం పేర్కొంది.లెగ్ బ్యాలెన్స్ ఇండివిజువల్ విభాగంలో మొదటి స్థానం సాధించి గర్వకారణంగా నిలిచాడు.తేజస్అకాడమీ డైరెక్టర్ సిహెచ్ సతీష్ రావు విద్యార్థిని అభినందించారు. ఈ విజయాన్ని ప్రోత్సహంగా తీసుకొని మరిన్ని అత్యున్నత స్థాయిలో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.తాజా విజయం అకాడమీ శిక్షణా ప్రమాణాలకు,విద్యార్థుల కృషికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## ప్రజల్లో చైతన్యం నింపిన కాళోజీ

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన కవిత్వం,రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పద్మవిభూషణ్,ప్రజాకవి కాళోజి నారాయణ రావు 111వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని, ప్రజా అవసరాల కోసం నిరంతరం కృషి చేశారన్నారు.తెలంగాణ భాష,సాహితీ సేవకు అంకితమయ్యారని, అణిచివేత, అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని అన్నారు. కాళోజి మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మద్దికుంట మాజీ సర్పంచ్ నల్ల ఎల్లారెడ్డి మృతి

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూర్ మండల పరిధిలోని మద్దికుంట గ్రామ మాజీ సర్పంచ్ నల్ల ఎల్లారెడ్డి(82) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. మాజీ సర్పంచ్ నల్ల ఎల్లారెడ్డి మద్దికుంట గ్రామ సర్పంచ్ గా 19801986 సంవత్సరం గ్రామ ప్రజలకు ఎంతో సేవలందించారు. మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి మృతి పట్ల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వారి అంతక్రియలో పాలొన్నారు. ఆనాడు గ్రామ సర్పంచ్ గా నల్లా ఎల్లారెడ్డి గ్రామ అభివృద్ధి కోసం అందించిన సేవలను ప్రజలు గుర్తు చేసుకున్నారు. మాజీ సర్పంచ్ కుమారులైన మానకొండూరు సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, నల్ల బాపురెడ్డిని మండల కాంగ్రెస్ నేతలు పరామర్శించి సానుభూతి తెలిపారు.




## యూరియా కోసం.. అర్ధరాత్రి చెప్పుల వరుస..

### పట్టపగలు మండుటెండలో రైతుల క్యూలైన్లు..

### ఈ సమస్యకు అంతం లేదా..?

### ప్రతినిత్యం ఆరంభమేనా..? ప్రశ్నిస్తున్న రైతులు

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రైతాంగానికి ఉమ్మడి రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొన్న సమస్యలు 12 సంవత్సరాల తర్వాత పుష్కరాలు వచ్చినట్లు రైతన్నలకు యూరియా కొరత పగలు, రేయి అనే సమయం లేకుండా నరకం చూపెడుతుంది. నాయకులు, అధికార యంత్రాంగం ఇదిగో.. అదిగో అంటూ ఇప్పటికి రెండు మాసాల పుణ్య కాలాన్ని కాలగర్భంలో కలిపివేసారు. కరీంనగర్ పాత జిల్లా పరిధిలో ఎక్కడ చూసిన రైతులు పంట పొలాల కోసం, యూరియా సంపాదించే దిశలో ఎక్కని సింగిల్ విండో కార్యాలయం లేదు.. మొక్కని రాజకీయ పార్టీలేదు అంటే అతిశయోక్తి కాదు. ఇంత తతాంగం జరుగుతున్న పట్టించుకున్న నాయకుడు కరువయ్యారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ యూరియా సమస్యకు అంతం లేదా..? ప్రతినిత్యం ఇలా ఆరంభమేనా..? హుజూరాబాద్ నియోజకవర్గాన్ని పట్టించుకునే ప్రజా ప్రతినిధులు లేరా అంటూ రైతులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. మంగళవారం హుజూరాబాద్ మండలంలోని జూపాక వ్యవసాయ సహాకార సంఘం చెల్పూర్ గ్రామంలో కార్యాలయం గోదాంలు ఉండడంతో అధికారులు చెల్పూర్ గ్రామం నుండే ఎప్పుడు ఎరువులు వచ్చిన ఇక్కడ నుండే యూరియా పంపిణీ చేస్తున్నారు. సోమవారం సాయంత్రం చెల్పూర్ గ్రామానికి ఒక లారీ యూరియా వస్తుందన్న సమాచారం దావనంగా వ్యాపించడంతో చెల్పూర్, రాజపల్లి, ఇందిరానగర్-శాలపల్లి, తోకలపల్లి, కుర్మపల్లి గ్రామాల నుండి రైతులు చెల్పూర్ సింగిల్ విండో కార్యాలయం ముందు సోమవారం రాత్రి 11గంటల నుండే చెప్పులు వరుస క్రమంలో పెట్టడం ప్రారంభించారు. మంగళవారం రెండు లారీల యూరియా, 780 బస్తాలు చెల్పూర్ సింగిల్ విండోకు రాగా, 1500 మందికి పైగా రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. వచ్చిన యూరియా బస్తాలను రైతులకు ఒక్కొక్క బస్తా యూరియా ఇవ్వడానికి సింగిల్ విండో అధ్యక్షులు, ఉద్యోగులు పంపిణీ చేయడానికి అష్టకష్టాలు పడ్డారు. అప్పటికి సింగిల్ విండో కార్యాలయం నుండి మొదలుకుని, చెల్పూర్ మసీద్ వరకు రైతులు స్త్రీలు, పురుషులు బారులు తీరారు. ఇక్కడ ఉన్న యూరియా అవసరం రైతుల డిమాండ్ మేరకు ఏమైన దుసంఘటనలు జరగవచ్చనే ముందస్తు సమాచారంతో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఆదేశాల మేరకు హుజూరాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు, అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వి మాధవి, పోలీస్ సిబ్బందితో చెల్పూర్ సింగిల్ విండో కార్యాలయానికి చేరుకుని, పరిస్థితులను సమీక్షించారు. వచ్చిన రెండు లారీల యూరియాను కేవలం 780 మంది రైతులకు మాత్రమే సింగిల్ విండో అధికారులు అందివగలిగారు కానీ, మరో వెయ్యి మంది రైతులు అధికారులు, నాయకులను శాపనర్థాలు పెట్టి ఇండ్లకు తిరిగి వెళ్లిపోయారు. యూరియా కావాలని మండుంటెడలో నిలబడిన రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అన్నం పెట్టే రైతులకే సున్నం పెడుతున్నారని, మా ఓట్లతో గెలుపొంది కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ కుమార్, అందరిని పక్కనపెట్టి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న పాడి కౌశిక్‌రెడ్డి..ఏడు సార్లు మాతో ఓట్లు వేసుకుని, అనేక పదవులు పొందిన ఈటల రాజేందర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు ఈ నలుగురు నాయకులు హుజూరాబాద్ రైతాంగ సమస్యలు పట్టించుకోవడంలేదని, వాళ్లు పట్టించుకుంటే మాకు ఈ గతి పట్టేది కాదని, మా అంత గతి ఎదో ఒకరోజు వాళ్లకు పడుతుందని రైతులు శాపనార్థాలు పెడుతూ, కళ్లల్లో నీళ్లు తిరుగుతూ, ఆవేదనతో ఇండ్లకు తిరిగివెళ్లిపోయారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలపై దృష్టి సారించాలని యూరియా సరఫరా యేకపోవతే పంట పొలాలను వదిలిపెడుతామని నైతులు హెచ్చరిస్తున్నారు.



## తెలుగు భాష, యాసపై కాళోజీ నారయణరావు ముద్ర చిరస్మరణీయం..

### మున్సిపల్ కమీషనర్ అయాజ్

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమాలలో పోరాట యోదుడు కాళోజీ నారయణరావు తెలుగు భాష, యాసపై కాళోజీ నారయణరావు ముద్ర చిరస్మరణీయమని, ఆయన జయంతి వేడుకలు మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కాళోజీ నారయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ తెలుగు భాష, యాసపై ఎన్నో రచనలతో కాళోజీ నారయణరావు స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్యవంతులని చేసారని అన్నారు. 1914 సెప్టెంబర్ 9న జన్మించిన కాళోజీ నారయణరావు ఆయన జీవితం కలంతో రాసిన రచనలు ప్రజలను చైతన్య పరిచాయన్నారు. ఆయన 1992 సంవత్సరంలో పద్మవిభూషణ్ అవార్డు అందుకున్న రెండోవ వ్యక్తి అని, ఆయన 2002 నవంబర్ 13న పరమవదించారని కమీషనర్ అయాజ్ గుర్తు చేసారు. ఆయన గుర్తుగా కాళోజీ నారయణరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాష దినోత్సవం నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఆయన మన మాతృభాష తెలుగులో ఎన్నో రచనలు చేసి, ప్రజలను ఉత్తేజపరిచారన్నారు. ఆయన చూపిన బాటలో నేటి యువత నడవాలని కమీషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, టిపిబిఓ దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ మహేష్, సదానందంలతో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## చేనేత కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల జమ్మికుంట పట్టణంలోని





షత్రంజి చేనేత సంఘంలో గల చేనేత కార్మికుల కొరకు వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం, ఎన్‌సిడి క్యాంప్ నిర్వహించారు. షత్రంజి చేనేత సంఘంలో గల 115 మంది చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు ఎన్‌సిడి పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ పెన్షన్ తీసుకుంటున్న కార్మికులకు ఎన్‌సిడి పరీక్షలు నిర్వహించడం జరిగింది. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న చేనేత కార్మికులకు మందులు పంపిణీ చేశారు. డాక్టర్ చందు డిప్యూటీ డిఎంహెచ్ శిబిరాన్ని సందర్శించి చేనేత కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ డిసీజెస్, వర్షాకాలంలో సంభవించే వ్యాధుల మీద, డ్రై డే మీద అవగాహన కల్పించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం ఆరోగ్య ఉప కేంద్రాలలో జరుగుతుందని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వరుణ, డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహన్ రెడ్డి, వంజాల ప్రతాప్ గౌడ్, షత్రంజి చేనేత సంఘం అధ్యక్షుడు ఉడుత రమేష్, సూపర్‌వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు మంజుల, రజిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్యాయానికి గురైన సన్నకారు రైతు.... అల్లాటి రాజేశ్వర రావు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని నేరెళ్ల గ్రామానికి చెందిన సన్నకారు రైతు అల్లాటి రాజేశ్వరరావు 2007 సంవత్సరంలో కమలాపూర్ లోని సహకార బ్యాంకు నుండి డైరీ ఫార్మ్ కోసం 40 వేల రూపాయల లోన్




తీసుకున్నారు. 2008లో అప్పటి కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకున్న వారికి రుణమాఫీ చేసింది. అదృష్టవశాత్తు రాజేశ్వరరావు రుణం కూడా మాఫీ అయింది. కేంద్ర ప్రభుత్వం నుండి రుణమాఫీ అయినట్లు రైతుకు పత్రాలు పంపబడ్డాయి. స్థానిక సొసైటి అధికారులు కూడా రుణమాఫీ అయినట్లు నో డ్యూస్ సర్టిఫికెట్, క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇచ్చారు. అయితే పంట సాగు కోసం బ్యాంకు లోన్ కోసం వెళ్లినప్పుడు సహకార బ్యాంకు ఆఫీసర్ మాట్లాడిన తీరుతో రాజేశ్వరరావు అవాక్కయ్యారు. తీసుకున్న రుణం మాఫీ కాలేదని లక్షా 36 వేల రూపాయలు కట్టాలని రైతుపై ఒత్తిడి పెంచారు. విస్తుపోయిన రైతు ఏమి చేయాలో తెలియక బ్యాంక్ అధికారుల ఒత్తిడితో రెండు దఫాలుగా పదివేల రూపాయల చొప్పున 20 వేలు కట్టేశారు. తరువాత రుణమాఫీ అయినట్లు బ్యాంకు ఆఫీసర్లు ఇచ్చిన పత్రాల కోసం ఇంట్లో వెతకడం ప్రారంభించారు. ఇంట్లో బ్యాంక్ ఆఫీసర్ ఇచ్చిన పత్రాలు దొరకడంతో సహకార సంఘ ఆఫీసర్లకు చూపినప్పటికి ఫలితం లేకపోయింది. రుణమాఫీ అయినట్లు క్లియరెన్స్ ఇచ్చి మళ్లీ లోన్ కట్టమంటే ఎలా అని ప్రశ్నించినప్పటికి సరైన సమాధానం దొరకకపోవడంతో రైతు కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. గత నెలలో సంబంధిత శాఖ ఆఫీసర్లకు నోటీసులు పంపినప్పటికి ఎలాంటి రిప్లై రాలేదు. ఆఫీసర్ల మోసంపై తాడోపేడో తేల్చుకుంటామని సిద్ధమైన సన్నకారు రైతు ఇలాంటి మోసం ఇంకా ఎంత మందికి జరిగిందోనన్న కోణంలో న్యాయం కోసం ఫైట్ చేస్తున్నారు. క్రాప్ లోన్ కోసం పోతే ఈ తతంగం బయటపడిందని, తమ లాంటి సన్నకారు రైతులపై ఇలాంటి మోసాలకు ఒడిగడితే ఎలా బతికేది అని రైతు వాపోతున్నాడు. న్యాయం చేయాలంటూ ఆఫీసర్లను చేతులెత్తి మొక్కుతున్నాడు.



## ఈవో రాజన్నను సన్మానించిన దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్ గా 19 సంవత్సరాలు విధులు నిర్వహించిన గోపగోని రాజన్న సిరిసిల్ల పోచమ్మ టెంపుల్ ఈవోగా ప్రమోషన్ పొంది బాధ్యతలు చేపట్టి మొదటిసారి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి వచ్చిన సందర్భంగా ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు రాజన్నను శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి మెమొంటోను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సుధాకర్, ధర్మకర్తలు కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మల్లేష్, ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కొరత లేదని చెప్పుకుంటూనే.. రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కల్లేపల్లి అశోక్**

**రాజీవ్ రహదారిపై సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు యూరియా కొరత లేదని చెప్పుకుంటూనే రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నారని అధికారులపై సిపిఎం మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మండిపడ్డారు. పెద్దపల్లి జిల్లాలో కేంద్రంలో యూరియా బస్తాలు కొరకు గ్రోమోర్ సెంటర్ దగ్గర ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు రైతులు వేచి ఉన్నటువంటి పరిస్థితి ఇక్కడ ఉందన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 100 నుండి 200 మంది రైతులు యూరియా బస్తాల కోసం వేచి ఉన్న పరిస్థితి నెలకొందన్నారు. గ్రోమర్ సిబ్బంది చిట్టిలు ఇచ్చి యూరియా బస్తాలు లేవని చెప్పడంతో ఆగ్రహం చెందిన రైతులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సుమారు రెండు గంటల వరకు రాజీవ్ రహదారిపై రాస్తారోక నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి కనబరుస్తూ ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాపులకు యూరియాను తరలిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే యూరియా కొరతను అధిగమించి జిల్లాలో ఉన్న రైతులందరికీ యూరియా



బస్తాలను అందించాలని డిమాండ్ చేశారు. అక్కడికి వెంటనే వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు వచ్చి యూరియా బస్తాలు ఇప్పిస్తామని సిపిఎం పార్టీ నాయకులతో మరియు రైతులతో చెప్పడం వల్ల రాస్తారోకో విరమించి అనంతరం యూరియా బస్తాలను పంపిణీ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జిల్లాల ప్రశాంత్ ఆర్ల సందీప్, మోదుగుపల్లి శ్రావణ్, గొర్రెంకల సురేష్, రైతులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న ఎల్లంకి రజనీదేవి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన ఎల్లంకి రజనీ దేవికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి కలెక్టరేట్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ప్రైవేట్ టీచర్స్ విభాగం నుండి ఎల్లంకి రజినీ దేవి గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న ఉపాధ్యాయ సేవలను గుర్తించి కలెక్టర్ కోయ శ్రీహర్ష, డిఇఓ మాధవి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్లంకి రజనీ దేవి సేవలను కలెక్టర్ కోయ శ్రీహర్ష, డిఇఓ మాధవి అభినందించారు. కాగా ఎల్లంకి రజనీదేవికి అవార్డు దక్కడం పట్ల ఎల్లంకి శ్రీనివాస్, పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మైక్రో బ్రూవరీల నోటిఫికేషన్ రద్దు చేయాలి

**వామపక్ష యువజన సంఘాల డిమాండ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో మైక్రో బ్రూవరీల ఏర్పాటు కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి మైక్రో బ్రూవరి ఏర్పాటు కార్యక్రమాన్ని విరమించుకోవాలని వామపక్ష యువజన సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. వామపక్ష యువజన సంఘాలు ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ, పివైఎల్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని భాస్కరరావు భవన్‌లో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య, పివైఎల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల రమేష్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అట్ల శివకుమార్ మాట్లాడారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో లేని శ్రద్ధ తెలంగాణ ప్రాంతంలో మద్యాన్ని ఏరులై పారించడానికి చిత్తశుద్ధి చూపించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. మైక్రో బ్రూవరీలకు వ్యతిరేకంగా శుక్రవారం నాడు రామగుండం ఎక్సైజ్ సిఐకి వామపక్ష యువజన సంఘాల ఆధ్వర్యంలో వినతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో మైక్రో బ్రూవరీ ఏర్పాటు వెనక్కి తీసుకోకపోతే వామపక్ష యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో వామపక్ష యువజన సంఘం నాయకులు ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి ఆసాల నవీన్, రాణవేణి సుధీర్ కుమార్, పివైఎల్ జిల్లా నాయకులు కట్టా తేజేశ్వర్, డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు సూర్య, పోతరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచన జ్యోతి కాళోజీ నారాయణ రావు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఆలోచన జ్యోతి కాళోజీ నారాయణ రావని గోదావరిఖని పట్టణ కవి, రచయిత రాకుమార అన్నారు. గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాష దినోత్సవాన్ని తెలుగు విభాగం వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కెజె కిషన్ ఓజా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాకుమార హాజరై అమూల్యమైన సందేశాన్ని కాళోజీతో వారికున్న స్నేహ అనుబంధాన్ని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది బతుకుతా దేశానిది, ఒక సిరా చుక్క మెదళ్లకు కదలిక, లాంటి కాళోజి మాటలను నెమరు వేసుకుంటూ బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష గావాలే అన్న కాళోజీ తెలంగాణ భాష మాధుర్యాన్ని విద్యార్థులందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని భువనేశ్వరి సాంస్కృతిక నృత్య ప్రదర్శనను ప్రదర్శించింది. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు సమత, డాక్టర్ సతీష్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ప్రజాకవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం)రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సిపి మాట్లాడుతూ తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి గారు అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు. కాళోజి గారి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఇన్‌చార్జ్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వివిధ వింగ్స్ ఇన్స్‌స్పెక్టర్లు, సీపీఓసూపరిడెంట్లు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారానికి చైర్మన్, మంత్రులను కలువనున్నాం

**మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఅండ్ఎండి, మంత్రులను ఈ నెల 11న కలువనున్నామని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ తెలిపారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో మంగళవారం కార్మికులను వారు కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లాభాల వాటా, సొంతింటి కల, ఐటి మినహాయింపు కోసం ఈ నెల 11న ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సమావేశం నిర్వహించి, అనంతరం సిఅండ్ఎండిని, మంత్రులను కలిసి విన్నవించనున్నామని తెలిపారు. ఇటీవల ఓసిపి 1 గని మూడవ సారి ఫైవ్ స్టార్ రేటింగ్ గనిగా, రక్షణ పక్షోత్సవాలలో ఉత్తమ పర్యావరణ గనిగా ఎన్నికై అవార్డు పొందినందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుగుణాకర్, డి.కృష్ణమూర్తి, రాజేశం, టి.కుమారస్వామి, ఎండి.అన్వర్ పాషా, వలి ముహమ్మద్, కే.మల్లేష్, రఫీ, రవికుమార్, సిహెచ్.అన్వేష్, చందు తదితరులున్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి గడ్డం వివేక్

**ఓదెల, ప్రభాతవార్త:**




హైదరాబాదులో రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిచేతుల మీదుగా ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అలాగే ఫోటో టెక్ ఎడిట్ పాయింట్ ఆధ్వర్యంలో హైదరాబాదులో సెప్టెంబర్19, 20, 21 తేదీ లలో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పో విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పోస్టర్ ఆవిష్కరించినట్లు ఓదెల నాయకులు అల్లం సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె. హుస్సేన్, రాష్ట్ర పిఆర్ఓ చంద్రశేఖర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, అల్లం సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## ఆశా నోడల్ సూపర్ వైజర్లతో సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆశా నోడల్ సూపర్ వైజర్లతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ మంగళవారం సమీక్ష నిర్వహించారు. సీజనల్ వ్యాధులు, కీటక జనిత వ్యాధుల నివారపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. ఆశల ద్వారా ఇంటింటి జ్వరం సర్వే కొనసాగించాలని, ఆశలు గర్భిణులను సందర్శించి నమోదు చేసుకోవడం, సలహాలు ఇవ్వడం, ఎఎన్‌సి పరీక్షలకు పిహెచ్‌సికి తీసుక రావడం, ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసూతి జరిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ఇందుకు 102 సేవలు వినియోగించుకునేలా చేయాలని సూచించారు.

## జిఎం ఆఫీస్‌లో కాళోజీ జయంతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి జిఎం కార్యాలయంలో కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ 1 ఎస్ఓటూజిఎం, 1 గ్రూప్ ఏజంట్ లక్కిడి రమేష్ హాజరై కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ప్రతినిధి రాజు సిఎంఓఏఐ ప్రతినిధి శ్రవణ్ కుమార్, ఎజియం ఐఇడి ఆంజనేయులు, పర్చేస్ అధికారి బీమా, సీనియర్ పిఓ హనుమంత రావు, మోహన్ రావు, వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులు మహిళలు ఆర్థికంగా ఎదగాలి..

మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు



**చొప్పదండి ప్రభాతవార్త,** వీధి వ్యాపారస్తులు మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఎస్సై నరేష్ రెడ్డి అన్నారు ఈ మేరకు పురపాలక సంఘం వందరోజుల ప్రణాళికలో భాగంగా వీధి వ్యాపారుల ఫుడ్ ఫెస్టివల్ మహిళా సంఘాలు సభ్యులు తయారుచేసిన ఉత్పత్తుల అమ్మకాలను వారు సందర్శించి మాట్లాడారు ఈ సందర్భంగా మహిళలు తయారుచేసిన పదార్థాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో నా యాప్ తాసిల్దార్ వి శ్రీనివాస్ మెప్మాజిల్లా కోఆర్డినేటర్ మేడి శ్రీవాణి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ అనిత మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివాని జూనియర్ నాయకులు అంజయ్య పురపాలక సంఘం సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు ఆర్పీలు పాల్గొన్నారు

## మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడల పోటీలు ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడల ఎంపిక పోటీలను మండల విద్యాధికారి పి మోహన్, జిల్లా ఎజిఎఫ్ సెక్రటరీ వేణుగోపాల్ ప్రారంభించినారు. బాలురకు కబడ్డీ, కోకో,వాలీబాల్ అందరు 17 విభాగం,, అండర్14 విభాగంలో ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ వేణుగోపాల్ మాట్లాడుతూ ఎస్ జి ఎఫ్ క్రీడల ప్రాముఖ్యత వివరిస్తూ విద్యా ఉపాధి రంగంలో క్రీడలకు రిజర్వేషన్ సౌకర్యం ఉన్నదని తెలిపారు. మండల విద్యాధికారి మోహన్ గారు మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులకు మానసిక శారీరక దృఢత్వం లభిస్తుందని విద్యార్థులు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం ఎండి జలీల్ మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు చదువులో కూడా రాణించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మండల ఎస్ జి ఫ్ సెక్రటరీ కే కృష్ణ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండినుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని మండల స్థాయి క్రీడ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు జిల్లాస్థాయి క్రీడలలో పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎం చంద్రశేఖర్, బి రాజగోపాల చారి ,ఆర్ రాజ్ కుమార్, బి రాజ్ కుమార్ ,ఈ స్నేహలత, స్వప్న ,ఆస్మా, సతీష్, మహేష్, రాజు శ్రీకాంత్ ,అంజన్ సాయి ,మారుతి, నాగమణి పాల్గొన్నారు

## సంబోజి సునీల్ కు ఘనంగా సన్మానం

చొప్పదండి ప్రభాత వార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన సంభోజి సునీల్ ను డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు ఈ మేరకు సంబోధి సునీల్ జాతీయ తెలంగాణ మాల మహానాడు చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షునిగా నియామకం కావడంతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జిల్లా నాయకులు పంగ నాగేష్ కృష్ణవేణి పాఠశాల ఇన్చార్జి మేడి శంబయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,

తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మేరకు కాళోజి నారాయణ జయంతి సందర్భంగా ఈ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలలో విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు ఈ మేరకు మండల తహసిల్దార్ కార్యాలయంలో



పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మండల పరిధిలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ సైనిక పాఠశాల ఆర్నకొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుక్మాపూర్ లోని ఆదర్శ పాఠశాల కళాశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ నయాబ్ తహసిల్దార్ వి శ్రీనివాస్ పురపాలక సంఘం కమిషనర్ కీర్తి నాగరాజు మేనేజర్ ప్రశాంత్ కుమార్ ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ రావు ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య బండపల్లి మల్లికార్జున్ పసుపునుటి శ్రీధర్ శ్రీ వాణి ఉమాదేవి జూనియర్ సహాయకులు ఉదయ్ కుమార్ ఆర్ పి సురేందర్ అర్నకొండ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస దీక్షితులు ఉపాధ్యాయులు కాని గంటి రాజమోళి లక్ష్మి లక్ష మ్రణ్ కుమార్ గంగాధర్ హరిత వెంకటేశ్వరరావు శ్రీకాంత్ ఉమాదేవి చంద్రశేఖర్, కిషన్ సి ఆర్ పి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## విద్యా దరిలో కాళోజి జయంతి వేడుకలు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,



నగరంలోని వావిలాలపల్లి లోని విద్యాధరి ఉన్నత పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలను తెలుగు భాష అనిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సామల లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జువాడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కాళోజి చిత్రపటానికి పూలమాలలతో సత్కరించి మాట్లాడారు తెలంగాణ భాషకు యాసకు ప్రాణం పోసి న మహానుభావుడు కాళోజి అని అన్నారు నా గొడవ పేరుతో ఎన్నో కవితలను రచించి తెలంగాణ ప్రజలను ప్రేరేపించారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వి మోనికరావు విహారి చరణ్ రావు ఉపాధ్యాయులు మంజులత లలిత రమాదేవి నవ్య స్వర్ణలత శరణ్య శ్రీనివాస్ మధు శివారెడ్డి రాజు శ్రీలత తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులు శరణ్య ఐశ్వర్య మీనాక్షిసంకీర్తన సాగ్వి శరదృతులకు బహుమతులను అందజేశారు

## ఉపకార వేతనాలు విడుదల చేయాలి

**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయాలని కోరుతూ, కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు, కళాశాల నుండి ర్యాలీగా వెళ్లి కోరుట్ల ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపకార వేతనాలు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థులతో పాటు యాజమాన్యం సైతం ఇబ్బందులు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపకార వేతనాలు త్వరితగతన చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# చొప్పదండి వార్త



## ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన వల్లాల రమ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులు మేడిపల్లి సత్యమును స్థానిక నాయకులతో కలసి తమ గోడును వెల్లబోసుకున్నారు ఆయన తక్షణమే స్పందించి ఎనిమిది లక్షల ఐదువేల ఎల్ఓసిని వారికి అందించారు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమల్ల గంగయ్య గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మావురం రాములుతదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీఓ దమ్మని రా ము

గంగాధర, ప్రభాత వార్త:



గంగాధర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ భవన పనులను మంగళవారం ఎంపీడీవో దమ్మని రాము, ఎంపీఓ గౌరీ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ నిర్మాణం పూర్తయితే మీడియా ప్రతినిధులు సమావేశాలు, ప్రెస్ మీట్లు సులభంగా నిర్వహించుకోగలరని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో భవన నిర్మాణం జరుగుతోందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జారతి రాజిరెడ్డి తెలిపారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపుతున్న అధ్యక్షుడు రాజిరెడ్డి, సభ్యులను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జిల్లెల్ల లచ్చయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ తేజం కాళోజి

చొప్పదండి ప్రభాతవార్త,



తెలంగాణ రాష్ట్రం లో కాళోజి తెలంగాణ తేజముగా చిరకాలం నిలిచి ఉంటారని గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి మునిగాల సాయికృష్ణ అన్నారు ఈ మేరకు తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా కాళోజి జయంతి ఉత్సవాలను మండల పరిధిలోని దేశ పేట గ్రామంలో నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు ఆనాడు తెలంగాణ అన్నిట్లో వెనుకబడి ఉందని తెలంగాణ వెనుకబాటు తనాన్ని కాలోజి ఆనాడే నా గొడవ ద్వారా తెలంగాణ ప్రజలకు తెలిపారని పేర్కొన్నారు ఆయన తెలంగాణ ఉద్యమకవిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.రజిత

రుద్రంగి ప్రభాత వార్త:

విషజ్వరాలు ప్రభలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత అన్నారు. రుద్రంగి మండలంలోని మానాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గది గుట్ట తండా, రుద్రంగి, రుద్రంగి 1 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో జరుగుతున్న డ్రై డేకార్యక్రమంను మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.రజిత ఆకస్మికంగా తనిఖీ చేసి క్లోరినేషన్పై ఇంటింటా తిరుగుతూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్వరాల నియంత్రణలో భాగంగా డ్రై డే కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందన్నారు. నీటిని కుండీల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉంచకూడదన్నారు. లార్వాలు గల నీటి తొట్టెలను తొలగించడం, అంటీ లార్వా నియంత్రణలో అబేట్, ఆయిల్ బాల్స్ నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో చల్లించవల సిందిగా సిబ్బందికి సూచిస్తూ, జ్వరం వచ్చిన వెంటనే రక్త



పరీక్షలు చేసి చికిత్స అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. దోమలతో మలేరియా, డెంగ్యు, చికెన్ గున్యా లాంటి జ్వరాలు వస్తాయన్నారు. అనంతరం కేంద్ర ఆరోగ్య లక్ష్యాలు సాధించవలిసిందిగా రికార్డులను పరిశీలించి సిబ్బందికి దిశా నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి సంపత్, మండల వైద్యాధికారి రేఖ, ఎంఎలెచ్పీలు అర్చన, లక్ష్మీ ప్రసన్న, లావణ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో పాటు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బస్టాండ్ ప్రాంతంలో గుంతలకు మరమ్మత్తులు



రుద్రంగి ప్రభాతవార్త:

గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు గుంతలు ఏర్పడి బురదమయం కావడంతో స్థానిక ప్రజలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి కాంగ్రెస్ నాయకులు మంగళవారం మండల కేంద్రానికి చెందిన జెసిపి ట్రాక్టర్ యజమాలతో మాట్లాడి బస్టాండ్ ప్రాంతంలో మొరం పోయించి చదును చేయించారు.. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో స్థానిక బస్టాండ్ ప్రాంతం బుర్రమయంగా మారి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదేశాలతో ఈరోజు మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసివేస్తే ప్రభుత్వ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు తాము ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ఇప్పటికే గ్రామంలో వందల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తర్రె లింగం, గండి నారాయణ, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల పడి కాపులు

### -రాత్రుల్లో కూడా యూరియా కోసం బారులు తీరిన రైతులు



ప్రభాతవార్త కొనరావుపేట:

యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు కోనరావుపేట మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సంస్థకు 2 బస్తాలు వచ్చేయని తెలుసుకొని రైతులు బారులు తీరారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కూడా రైతులకు సరిపడా ఊరియా దొరకక పోవడంతో ఇబ్బందులు పడ్డారు. సిగ్నల్ లేకపోవడం వల్ల తంబు వేయక జాప్యం జరిగిందని రైతులు తెలుపుతున్నారు. చివరికి ఆధార్ కార్డు చూపిస్తూ పేరు నమోదు చేసుకొని సూర్యా బస్తాలు ఇచ్చారని ఆరోపిస్తున్నారు. 200 బస్తాలు వచ్చాయని తెలిసిన రైతులు 300 మంది వచ్చారు కానీ 200 మందికి బస్తాలు దొరికాయి రాత్రి కూడా బస్తాల కోసం వారు తీరిన రైతులు అయినా కూడా మరో వందమంది వెనుదిరిగి పోయారు. అధికారులు స్పందించి యూరియా సమస్యను పరిష్కరించాలని రైతులకు కోరుతున్నారు.

## మలకపేట రిజర్వాయర్‌లోకి నీటి విడుదల

### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



ప్రభాతవార్త కొనరావుపేట:

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కొనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలోని మల్కాపేట రిజర్వాయర్ లోకి మిడ్ మానేరు నుండి సుమారు 1.5 టీఎంసీ నీటిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో అధికారులు మంగళవారం విడుదల చేశారు. దీంతో కోనరావుపేట మండలంలోని వ్యవసాయానికి సాగునీరు నినందించవచ్చని అధికారులు తెలుపుతున్నారు. ఖరీఫ్ సీజన్ తో పాటు రవి సీజన్ కు నీరు అందుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మూడు టీఎంసీల సామర్థం గల మల్కాపేట రిజర్వాయర్కు పూర్తి సామర్థం వరకు నింపాలని ప్రజలు కోరుతున్నారు ఏమైనా నీటిని విడుదల చేయడం పట్ల మండల రైతులు హర్షం వ్యక్తం చేయడం కాకుండా ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## వేములవాడ బ్రాహ్మణ మహిళాలు ఆలయాల సందర్శన

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ బ్రాహ్మణ మహిళలు అందరూ కలిసి భక్తి శ్రద్ధ లతో కొత్తకొండలోని మత్స్య గిరేంద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ప్రతాప చందన మాట్లాడుతూ ఇక్కడ దర్శించుకోవడం చాలా బాగుందని ఇది చాలా విశిష్టమైన క్షేత్రమని ఇక్కడ స్వామి మహావిష్ణువు 8 అవతారాలలో 2 వ మాశ్ఛ్య అవతారం అని తెలిపారు . ఇది తెలంగాణలోని ఏకైక మత్స్యగిరి క్షేత్రము. ఇక్కడ భక్తులు ఏది కోరుకున్న వారి కోరికలు వెంటనే నెరవేరుతాయి అని కూడా చాలా సంతోషించారు. వేములవాడ నుండి బ్రాహ్మణ మహిళలు ఇక్కడికి దర్శనానికి రావడం చాలా ఆనందంగా ఉందని ఆలయ ధర్మకర్త, పూజారులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీ కాళోజి నారాయణరావు 111వ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో శ్రీ కాళోజి నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని నూరిపోసిన మహనీయుడు శ్రీ కాళోజి నారాయణరావు కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ శ్రీ జి. రాజేశం గౌడ్ హాజరై నివాళి అర్పించారు. అలాగే శాసనమండలి సభ్యులు ఎల్. రమణ , మాజీ టాడి టాపర్స్ చైర్మన్ శ్రీ పల్లె రవి పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరూ కాళోజి సామాజిక సేవలు, ప్రజల కోసం చేసిన కృషిని గుర్తు చేసుకుని ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాళోజి ఆలోచనలు, ప్రజల కోసం చేసిన సేవలు కొత్త తరానికి ఆదర్శంగా నిలుస్తాయని హాజరైన ప్రముఖులు పేర్కొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాళోజి జయంతి ఉత్సవాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి తెలంగాణ భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ కె. వేణు మాట్లాడుతూ విద్యార్థులు కాళోజి జీవితం నుండి స్ఫూర్తి పొందుతూ తెలుగు భాషపై ప్రేమను పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బండ్ల భాస్కర్ మాట్లాడుతూ కాళోజి కవిత్వం సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని కవిత్వ రచనలో, సామాజిక అభివృద్ధిలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు.

## చందుర్తి తహశీల్దార్‌గా భూపతి

చందుర్తి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



చందుర్తి తాసిల్దారుగా లగిశెట్టి భూపతి మంగళవారం బాధ్యతలు చేపట్టారు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విటీడీఏలో విధులు నిర్వహిస్తున్న భూపతిని చందుర్తి తాహాసిల్దార్ గా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉత్తర్వులు జారీ చేయగా బాధ్యతలు చేపట్టారు, ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ శ్రీనివాస్ ను వీటీడీఏకు బదిలీ చేశారు బదిలీ చేశారు,, నూతన తాహా సిల్దార్ కు సిబ్బంది స్వాగతం పలికారు.

# మంథని వార్త

# స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**మహిళల కొరకు ప్రత్యేక ఉపాధి అవకాశాలు**
**రేండ్ల శారద కుమారస్వామి**
**రామగిరి,ప్రభాతవార్త:**



మహిళలు కుట్టు మిషన్ శిక్షణతో స్వయం ఉపాధిని పొందటంతోపాటు ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని ఆర్ఎస్ కే ఆపన్న హస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. మంగళవారం కల్వచర్ల పెట్రోల్ బంక్ ఆపోజిట్ బిల్డింగ్ లో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలు కుటుంబాన్ని చక్కబెట్టుకుంటూనే కుట్టు శిక్షణతో స్వయం ఉపాధిని ఇంటి నుంచే పొందవచ్చన్నారు.మహిళలు కుటుంబ పోషణలో పురుషులకు చేదోడు వాదోడుగా నిలవడంతో కుటుంబ పోషణ భారం తగ్గుతుందని,కుటుంబాలు త్వరగా ఆర్థికంగా నిలదొక్కు కుంటాయని తెలిపారు.మండలంలోని కల్వచర్ల గ్రామంలో గత రెండు సంవత్సరాల నుండి ఆర్ ఎస్ కే ఆపన హస్తం ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి తాము ఇచ్చిన శిక్షణ వృధా కాకుండా వారికి న్యాక్ సంస్థ ద్వారా ఎగ్జామ్ నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా వారు సొంతంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అధునాతన టెక్నాలజీ తో కూడినటువంటి 15 కుట్టుమిషన్లను తామే కొనుగోలు చేసి ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుండి వచ్చేటువంటి చీరలు, లంగాలు, ఇతర ఆర్డర్లు శిక్షణ తీసుకున్న మహిళలతో కుట్టించి వాటిని అమ్మడం ద్వారా వాటి మీద వచ్చే వాటితో మహిళలకు కమిషన్లు, జీతాలు ఇచ్చే విధంగా చిన్నపాటి కుట్టు మిషన్ పరిశ్రమ ఏర్పాటు చేయడం ఆనందాన్ని ఇస్తుందన్నారు. కల్వచర్ల గ్రామంలోని మహిళలే కాకుండా బేగంపేట,ముచ్చుపేట ,రామ్ నగర్, ముల్కలపల్లి గ్రామాల నుండి మహిళలు వచ్చి కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకొని బట్టలు కుట్టడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఈ కుట్టు మిషన్ పరిశ్రమ కనివిని ఎరుగని రీతిలో వందల మంది మహిళలకు, వారి కుటుంబాలకు ఆధారం కల్పించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. కాబట్టి చుట్టుపక్కల ప్రాంతంలోని ఆసక్తిగల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# ముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**
**ముత్తారం, ప్రభాతవార్త:**



మంథని నియోజక వర్గంలోని 79 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి అభివృద్ధి పనులకు రూ.9కోట్ల 64 లక్షలు,అదేవిధంగా 48 అంగన్ వాడీ కేంద్రాల్లో రిపేర్లకు డిఎంఎఫ్ నిధులు రూ.96లక్షలు మంజూరు అయ్యాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు.ఇందులో ముత్తారం మండలంలోని పారుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.40లక్షలు,శాలగుండ్లపల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.18లక్షలు,మచ్చుపేట ప్రాథమిక పాఠశాలకు 25లక్షలు,మచ్చుపేట ప్రాథమిక పాఠశాలలో పాత తరగతి గదుల కూల్చివేతకు రూ.1.20లక్షలు,ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.5లక్షలు, ముత్తారం ప్రాథమిక పాఠశాలలో సైడ్ డ్రైన్ విత్ కవర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వర్క్స్ కోసం రూ.5 లక్షలు,ముత్తారం ప్రాథమిక పాఠశాలకు 5లక్షలు, జిల్లా పరిషత్ పాఠశాలకు 10లక్షలు, ముత్తారం జిల్లా పరిషత్ పాఠశాల అప్రోచ్ రోడ్డుకు రూ.5లక్షలు, ముత్తారం కెజిబివిలో డార్మెంటరీ, స్పెషల్ రిపేర్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ వర్క్స్ కోసం రూ.30లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. ముత్తారం ప్రాథమిక పాఠశాలలో పాత తరగతి గదుల కూల్చివేతకు రూ.71వేలు, అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్‌కు రూ.15లక్షలు, ఇదే పాఠశాలలో పాత తరగతి గదుల కూల్చివేతకు రూ.50వేలు,ఇప్పలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.20లక్షలు, ఓడేడు ప్రాథమిక పాఠశాలకు రూ.10లక్షలు, ఓడేడు జిల్లా పరిషత్ పాఠశాలలో పాత తరగతి గదుల కూల్చివేతకు రూ.1.20 లక్షలు, జిల్లెపల్లి న్యూ ప్రాథమిక పాఠశాలకు రూ.38లక్షలు, కాసిపల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.20లక్షలు,లక్కారం జడ్పిహెచ్ఎస్‌కు రూ.5 లక్షలు,సర్వారం ప్రాథమిక పాఠశాలకు రూ.10 లక్షలు, సీతంపేట ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.10లక్షలు,కేశనపల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.5లక్షలు,హరిపురం ప్రాథమిక పాఠశాలకు రూ.10లక్షలు,పోతారం జిల్లా పరిషత్ పాఠశాలకు రూ.10లక్షలు మంజూరు అయ్యాయని వివరించారు. నిధులు మంజూరు చేయించడం పట్ల ముత్తారం మండల ప్రజలు, విద్యార్థులు మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజంలో చైతన్యం కలిగించిన కాళోజీ కవిత్వం

**ముత్తారం మండల విద్యాశాఖ అధికారి ఎన్.హరిప్రసాద్**
**ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు**
**ముత్తారం, ప్రభాతవార్త:**



కాళోజీ కవిత్వం ప్రజల మనోభావాలను ప్రతిబింబిస్తూ, సమాజంలో చైతన్యం కలిగించిందని ముత్తారం ఎంఇఒ హరిప్రసాద్ అన్నారు.ముత్తారం తెలంగాణ మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలలో కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఇఒ హరిప్రసాద్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కాళోజీ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు.విద్యార్థులు కాళోజీ రచనల లోని ప్రసిద్ధ పద్యాలు,పాటలు,సూక్తులను చదివి వినిపించారు. కొందరు విద్యార్థులు కవితలు,పాటలు సమర్పించగా,ఉపాధ్యాయులు కూడా కాళోజీ సాహిత్య ప్రస్థానంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కేసరి మాట్లాడుతూ కాళోజీ జీవితం,రచనలు విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.తెలుగు విభాగాధిపతి సునీత,లెక్చరర్ నరసింహులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులున్నారు.

# జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ల పంపిణీ

**మంథని , ప్రభాతవార్త:**



మంథని ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ ధ్రువీకరణ పత్రాలను మంథని సబ్ పోస్ట్ మాస్టర్ కొంపెల్లి అనిల్ కుమార్ అందజేశారు. మంథని ప్రెస్ క్లబ్ సభ్యులకు ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా యాక్సిడెంట్ గార్డ్ పాలసీ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఒక్కొక్క సభ్యునికి ప్రెస్‌క్లబ్ ద్వారా రూ.15 లక్షల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్,లక్ష రూపాయల హెల్త్ ఇన్సూరెన్స్ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సబ్ పోస్ట్ మాస్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ పోస్ట్ ఆఫీస్ జనరల్ ఇన్సూరెన్స్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామ తపాలా జీవిత బీమా, సీనియర్ సిటిజన్స్ కొరకు సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీం తో పాటు ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకాలను మంథని పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఒడేటి యుగంధర్ రెడ్డి, పోస్టుమ్యాన్ బొజ్జ రమేష్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య,కోశాధికారి తగరం రాజు,సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతి,కొమురోజు చంద్రమోహన్,ఆర్లబాబు, పెండ్యాల రామ్‌కుమార్,లక్కాకుల నాగరాజు,బాసాని సాగర్,లింగాల సురేష్, దొరగొర్ల రవి, బండారి సమ్మయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు

**మంథని రూరల్, ప్రభాతవార్త:**



మంథని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపల్ కోట ఉష ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కాళోజీ కవితలు తెలంగాణ కోసం చేసిన పోరాటాలు ఆయన జీవితాన్ని తెలంగాణ కోసం త్యాగం చేసిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు.ప్రతి ఒక్కరు కాళోజీ ని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు వివరిస్తూ ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీనివాస్,అధ్యాపకులురాజ్‌కుమార్,రాఘవేంద్రచారి,జ్యోతి,పాషా, మయూరి మంజుల,శైలజ శేఖర్, మనోహర్,శ్రీధర్, అరవింద్ స్మిత,రేణుక, సమ్మయ్య సుదర్శన్,నరేందర్, కృష్ణ ,వాసీద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా తెలంగాణ బాషా దినోత్సవం

**మంథని రూరల్ ,ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని తెలంగాణ బాషా దినోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం గుంజపడుగు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.కాళోజి తన తెలంగాణ వాడుక భాషలో కవితల ద్వారా ప్రజల్లో తెచ్చిన చైతన్యాన్ని తెలంగాణ ఉద్యమంలో వీరి కవితల స్ఫూర్తిని విద్యార్థులకు వివరించారు. కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి లక్ష్మి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శివలీల,సురేష్,సంగీత,స్వామి,రవీందర్,భూమయ్య ,నరేందర్,విజయలక్ష్మి,సతీష్ రెడ్డి లు పాల్గొన్నారు.

# చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి కాళోజీ నారాయణరావు

**రామగిరి ,ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రజల గుండెల్లో, చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి ప్రజాకవి, తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ కాళోజీ నారాయణరావు అని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. మంగళవారం జీఎం కార్యాలయం నందు నిర్వహించిన స్వర్గీయ కాళోజీ నారాయణ రావు 111వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కొనియాడబడతారని, రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారంగా కవిత్వం రాసిన ప్రజాకవిగా నిలిచారని తెలిపారు.నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను కలమెత్తాడని, స్వాతంత్ర్యసమరయోధుడని, 1992 సంవత్సరంలో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ పొందాడని, అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని, వారి పేరున ఆరోగ్య విశ్వవిద్యాలయం,కాళోజీ కళాక్షేత్రం ఏర్పాటు చేసి తెలంగాణ సమాజం వారి సేవలను గౌరవించిందన్నారు.తెలంగాణ సాధనకు ఆయన చేసిన కృషి, దృఢ సంకల్పం రాష్ట్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, ఏరియా సర్వే అధికారి జనార్ధన రెడ్డి, డిప్యూటీ ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య తోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలి

## -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి



పెగడపల్లి, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని రాములపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోక మల్లారెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ బి.ఆర్.ఎస్ పార్టీ కి అండదండగా ఉంటున్న రాములపల్లి గ్రామం రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎంపీటీసీ,జడ్పిటిసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీని బలోపేత చేయడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేస్తూ ఎవరి గ్రామంలో వారు మాజీ మంత్రి ఈశ్వర్ మన గ్రామం కోసం ఇచ్చిన నిధులను,మనం చేసిన అభివృద్ధిని చూపిస్తూ, రానున్న ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం తిరుపతి, మాజీ సర్పంచ్ తోట గంగాభవాని శ్రీనివాస్, నాయకులు రాజు ఆంజనేయులు, తోట మహేందర్,కట్ల తిరుపతి, పత్నేమల్లేశం, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి ,మాదారపు కర్ణాకర్ రావు, ఉప్పులంచ లక్ష్మణ్, మడిగెల తిరుపతి, వెల్మ సత్యనారాయణ రెడ్డి,కాశెట్టి వీరేశం, సుదర్శన్, అంజి,భూమయ్య,కొమురయ్య ఒదయ్య,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఉపాధ్యాయుడి అరుదైన ఘనత

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం వెనుగుమట్ల ఉన్నత పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుడు తిరుపతి రెండవ సారి జాతీయ స్థాయి శిక్షణ సదస్సుకి హాజరవుతు అరుదైన ఘనత సాధించారు. గతంలో 2021లో ఒకసారి, ఇప్పుడు సీసీ ఆర్టీ (సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ అండ్ ట్రైనింగ్) మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారు నిర్వహిస్తున్న నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీఎన్ ఈ పి 2020 ఓరియంటేషన్‌కు తెలంగాణ వ్యాప్తంగా పది మంది నిష్ణాతులైన ఉపాధ్యా యులను ఎంపిక చేయగా జిల్లా నుంచి తిరుపతి ఎంపిక య్యారు. ఈ నెల 8 నుంచి 27 వరకు 21 రోజుల పాటు హైదరాబాద్లోని మాదాపూర్ లో శిక్షణ ఇవ్వనున్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలంటూ విద్యార్థుల వినతి



ధర్మపురి,ప్రభాతవార్త:

ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ స్థానిక శ్రీ చైతన్య ప్రైవేట్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కళాశాల నుండి విద్యా ర్థులు ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించి తమ సమస్యను వివరించారు. వీరికి బిజెపి నాయకులు పిల్లి శ్రీనివాస్ సంఘీభావం ప్రకటించారు. విద్యార్థుల వెంట కళాశాల ప్రిన్సిపాల్ లింగమూర్తి, అధ్యాపకులు మహేష్ తదితరులున్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోనే సత్యం,ఉపాధ్యాయులు వేణు, క్రాంతి, అంగన్‌వాడీ బోధకులు స్వరూప, లావణ్య తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## వార్తకు స్పందన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



విద్యుత్ తీగలకు అల్లుకున్న తీగ

-పొంచి ఉన్న ప్రమాదం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



విద్యుత్ తీగలకు అల్లుకున్న తీగ పొంచి ఉన్న ప్రమాదం శీర్షికన మంగళవారం వార్త పత్రికలో కథనం ప్రచురించగా విద్యుత్ అధికారులు స్పందించి. విద్యుత్ తీగలు,స్తంభానికి అల్లుకున్న తీగలను తొలగించారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందికి, వార్త దినపత్రికకు వాహనదారులు, కాలేజీ విద్యార్థులు,గృహస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలు విద్యార్థులకు శారీరక దూడత్వాన్ని పెంపొందిస్తాయి



బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం భారత ప్రభుత్వ పాఠశాలల, క్రీడలు సమైక్య విద్యార్థులు బాల బాలికలనుప్రోత్స హించడానికి క్రీడలను మంగళవారం ప్రారంభించారు ఎంపీడీవో అఫ్జల్ మియా, ఎంఈఓ వెంకటేశ్వర్లు జిల్లా పరిషత్ లో పిడి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ క్రీడలను ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై మక్కువ చూపాలని శారీరక దృఢత్వాన్ని పెంపొందిం చుకోవడానికి అంతేకాకుండా మనోధైర్యాన్ని కూడా పెంచుకోవచ్చ న్నారు అంతేకాకుండా క్రీడల్లో రానిచ్చి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావచ్చు అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో క్రీడా స్ఫూర్తిని చాటుతామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, 69వ ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం బాలికల విభాగంలో అండర్ 14, అండర్ 17 కబడ్డీ, కోకో, వాలీబాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ అమ్మకం

### -ప్రజల ప్రాణాలతో చెలగాటం

### -కిరాణా షాపులపై తనిఖీలు చేయాలని కోరుతున్న ప్రజలు



ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని పలు కిరాణా షాపులలో కాలం చెల్లిన కూల్ డ్రింక్‌లు అమ్మడం తీవ్ర దుమారం రేపింది. వివరాల్లోకి వెళితే మండలంలోని రాజారాం పల్లిలోని కిరాణ షాప్‌లలో ఓ విక్రయ దారుడు మంగళవారం పల్పీ ఆరెంజ్‌ని కొనుగోలు చేసాడు. తీరా చూస్తే కాలం చెల్లిన శీతల పానీయం కూల్ డ్రింక్ అని తెలిసాక ఖంగు తిన్నాడు. మండలంలో ఇలాంటి ఔట్ డేటెడ్ కూల్ డ్రింక్‌లను కిరాణా షాప్‌లలో చౌక బేరాలకు వేస్తున్నారు. కాని వినియోగదారుల వద్ద మాత్రం ఎమ్మార్పీ పై 5 రూ నుండి పది రూపాయలు వరకు అదనంగా ముక్కు పిండి మరీ వసూలు చేస్తుండటం విశేషం. ఈ కూల్ డ్రింక్స్‌ని చిన్న పిల్లలు ఎక్కువగా కొనుగోలు చేస్తారు. కాబట్టి కాలం చెల్లిన కూడా వీటినే మార్కెట్‌లో క్రయ, విక్రయాలను జరుపుతూ దందా కొనసాగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మార్కెట్లోపలు రకాల కంపెనీల కూల్ డ్రింక్స్‌ని కాలం చెల్లిన తర్వాత కూడా వాటిని కిరాణ దుకాణాల్లో వేసి డీలర్ షిప్ యాజమాన్యం సొమ్ము చేసుకుంటుంది. అయినా కూడా ఈ తంతు సంబంధిత అధికారులకు కనిపించడం లేదని విక్రయ దారులు వాపోతున్నారు. కాలం చెల్లిన కూల్ డ్రింక్స్‌ని డీలర్ షిప్ వాళ్ళు, కిరాణా షాపు యజమానులతో చేతులు కలిపి కస్టమర్‌లకి అమ్ముతూ నిలువునా దోచుకుంటూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనీ వినియోగ దారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు, ఇదిలా ఉంటే కిరాణా షాపు యజమాని నీ వివరణ కోరగా, ప్రముఖ సంస్థ నుండి కూల్ డ్రింకులు మాకు సప్లై చేస్తున్నారు, మేము చూసుకోలేదని చెప్పడం, వెంటనే విక్రయదారులకు తిరిగి డబ్బులు ఇవ్వడం కొసమెరుపు, ఇప్పటికైనా సంబంధిత ఫుడ్ ఇన్స్పెక్టర్ మండల వ్యాప్తంగా కాలం చెల్లిన శీతల పానీయం( కూల్ డ్రింకులు),పదార్థాలు అమ్మకాలు జరిపే కిరాణా షాపులపై, దాడులు నిర్వహించి కాలం చెల్లిన కూల్ డ్రింక్స్‌ని మార్కెట్‌లోకి రాకుండా చేసి, డీలర్ షిప్‌ని రద్దు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి



ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని జగిత్యాల జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి రత్న పద్మావతి మంగళవారం దర్శించుకున్నారు. దేవాలయంలోకి రాగానే అర్చకులు వేద పండితులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతూ ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రాన్ని అందించారు. దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ఈవో శ్రీనివాస్ లు స్వామివారి చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వెంట సిఐ రాం నర్సింహారెడ్డి ,ఎస్ఐ ఉదయ్ కుమార్, దేవస్థానం పాలక మండలి సభ్యులు తదితరులున్నారు.

# అన్నదాతల గోస పట్టించుకునేది ఎవరు..?

■ తెల్లవారుజామునే గోదాం ఎదుట రైతులు బారులు

■పోలీసు పహారాతో యూరియా పంపిణీ

మానకొండూర్, ప్రభాతవార్త:



ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెట్టే అన్నదాత గోస పట్టించుకునేది ఎవరు..?అని, యూరియా కోసం తెల్లవారుజామునే సొసైటీ గోదాముల ఎదుట గంటల తరబడి క్యూలో నిలబడే తిప్పలు తప్పడం లేదని మాది రైతు పక్షపాతి ప్రభుత్వం అంటూ చెప్పుకునే నేతలకు ఎరువుల కోసం రైతులు పడుతున్న కష్టాలు కనిపించడం లేదా అని మండల రైతులు ఆరోపిస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సొసైటీ గోదాం, గ్రోమోర్ ఎరువుల దుకాణం ఎదుట యూరియా కోసం రైతులు తెల్లవారుజామునే క్యూ లైన్లో నిలబడి గంటల తరబడి నిరీక్షిస్తే రైతు ఒకే ఒక్క బస్తా అందించడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పంటను సాగు చేస్తే సకాలంలో యూరియా అందకపోవడంతో దిగుబడులు వచ్చే అవకాశాలు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా వచ్చిందని తెలిసి తెల్లవారు జామునే వచ్చి గంటల తరబడి క్యూ లైన్లో నిలబడాల్సి వస్తుందని, యూరియా దొరకకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు. యూరియా కోసం దాదాపు నెల రోజుల నుండి తిప్పలు పడుతున్నామని, పొలానికి యూరియా వేయాల్సి న సమయంలో వేయ కపోవడంతో పొలం ఎర్రబడుతుందని, చేతికొచ్చే సమయంలో యూరియా దొరకకపోవడంతో ఏమి చేయాలో తోచడం లేదన్నారు. ఒక రైతుకు కౌలు రైతుల పరిస్థితి ఏంటని,ఒక బస్తా అందిస్తే పొట్ట దశకు వచ్చిన పొలానికి ఎలా సరిపోతుందని ప్రశ్నిస్తున్నారు. సరైన సమయంలో యూరియా చల్లక పోతే పూర్తిస్థాయిలో పంటలు పండడకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీలో 800 బస్తాలు వచ్చాయని దాదాపు 4 గ్రామాలకు చెందిన 2000 మందికి పైగా రైతులను ఉన్నామని, ఒక బస్తా యూరియా మావరకు వస్తుందో రాదో నని లైన్ లో నిలబడ్డ రైతులు ఆవేదన చెందారు. వారం పది రోజుల నుండి పట్టాదారు పాసుపుస్తకం అందించి నిరీక్షిస్తున్నామని, చివరి దశలో యూరియా అందకపోతే రైతుల పరిస్థితి ఏంటని ఆరోపిస్తున్నారు.ఆగ్రహం వ్యక్తం చేసిన అన్నదాతలుఇన్ని రోజులుగా యూరియా కోసం ఎదు రు చూస్తుంటే అరకొరగా బస్తాలు వచ్చాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. యూరియాను ఎలా పొందాలో అర్థం కావడం లేదని, పది రోజులుగా ఎదురు చూస్తుంటే ఒక బస్తా అందించడం ఏంటని మండిపడ్డారు.పోలీసు పహారాతో యూరియా పంపిణీరైతులు ఒకేసారి పెద్ద సంఖ్యలో సొసైటీ గోదాంకు, గ్రోమోర్ షాప్ కు చేరుకోవడంతో పరిస్థితి చేయి జారిపోయే అవకాశాలు ఉండడం తో పోలీసులు పహారా నిర్వహించారు. పోలీసుల పహార మధ్య రైతులకు యూరియాను పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టారు. గ్రోమోర్ ఎదుట ఎంతసేపు గొడవకు దారి తీయడంతో చేసేది ఏమీ లేక బస్తాలు అయిపోయాయని నిర్వాహకులు తెలపడంతో అసహనంతో వేనుతిరిగి రైతులు ఇంటికి వెళ్లిపోయారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రైతులకు సరిపడే యూరియా బస్తాలను అందించే విధంగా తగు చర్యలు చేపట్టాలని మండల రైతులు కోరుతున్నారు.

# మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా వృద్ధి చెందాలి





జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు,ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు పకడ్బందీగా వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండలం కేంద్రంలో తేజశ్రీ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు,విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్,ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, డిఆర్డిఓ శేషాద్రి ప్రశాంత్, లింగాల భూపతి,బైరినేని రాము,మోర లక్ష్మీరాజం,మునిగల రాజు,చుక్క శేఖర్,ఎగుర్ల ప్రశాంత్,చోటు,చెన్నమనేని ప్రశాంత్,భరత్,స్థానికనాయకులు,మహిళా సంఘాల సభ్యులు రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# పోలీసులకు సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని జగిత్యాల పోలీస్ శాఖ వారికి గణేష్ ఉత్సవ సమితి మరియు విశ్వహిందూ పరిషత్ నాయకుల సన్మానం చేశారుగణేష్ నవరాత్రులను పురస్కరించుకొని జగిత్యాల పట ్టణంలో రెండు రోజుల పాటు జరిగిన గణేష్ నిమజ్జన కార్యక్రమాలు శాంతి యుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కల్పిం చిన పోలీస్ శాఖకు గణేష్ ఉత్సవ సమితి విశ్వహిందూ పరిషత్ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డిఎస్పి రఘు చందర్‌కి, పట్టణం సి ఐ కరుణాకర్‌కి , పట్టణ ఎస్ఐ కుమార స్వామి, రాజుకిరణ్, సుప్రియ, మల్లేశం గార్లకు సన్మానం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు బోయిని పద్మాకర్ , అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్ కుమార్ , కార్యదర్శి పరంధం , వి హెచ్ పి జిల్లా కోశాధికారి రాములు, విహెచ్పి జిల్లా సహ కార్యదర్శి సంతోష్, భజ రంగ్ దళ్ టౌన్ కన్వీనర్ పాదం మహేందర్ , ఉత్సవ సమితీ సభ్యులు , లింగంపేట శ్రీనివాస్, యాంకర్ సుధాకర్, ఠాగూర్ కిషోర్ సింగ్, అరవ లక్ష్మి ్ర , తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి కృషి

-క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు.మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు,ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాజకీయంగా, సామాజికంగా ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. ప్రభుత్వ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులం సర్టిఫికెట్ జారీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. క్రిస్టియన్ సంఘాలు కమ్యూనిటీ హాళ్లు, చర్చిలు నిర్మించుకునేందుకు చేసుకుంటున్న దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారుక్రిస్టియన్ స్మశాన వాటికలు సంబందించిన భూమి కేటాయింపులను వేగవంతం చేయాలన్నారు. విద్య,ఉపాధి రంగం లో క్రిష్టియన్లు రాణించాలని తెలిపారు.క్రిస్టియన్స్ అందరూ ఐకమత్యంతో మెలగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సంక్షేమకార్యక్రమలను సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలను అర్హులైన మైనారిటీల కుటుంబాలకు అందజేస్తామన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ,ఇంచార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు,పాస్టర్లు,క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యూరియాను అందించి
# అన్నదాతలను ఆదుకోవాలి

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలో రైతులకు అవసరమైన యూరియా వెంటనే, అందించాలని కోరుతూ పెద్దపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు మంగళవారం బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులతో ధర్నా చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా యూరియా కోసం రైతులందరూ వారి పనులను పక్కనపెట్టి లైన్లో రోజుల తరబడి పడిగాపుల కాస్తున్న సకాలంలో సరిపడా యూరియా లభించడం లేదన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు పంట పండిస్తేనే ప్రజలు బ్రతికేది, రైతు ఆరుగాలం కష్టపడి పంటను పండిస్తేనే అందరూ భోజనం తింటారని, అటువంటి రైతుకు సకాలంలో అవసరమైన ఎరువులు అందించకుండా వారిని ఇబ్బందుల పాలు చేస్తూ ఉంటే బి ఆర్ఎస్ పార్టీ ఊరుకోదని అన్నారు రాష్ట్ర రైతాంగాన్ని సన్న రకం వరి ధాన్యాన్ని పండించమని పండించిన ధాన్యానికి బోనస్ కలిపి ఇస్తామని నమ్మబలికి ఇంతవరకు బోనస్ ఇవ్వలేదని ఆయన అన్నారు త్వరగా రైతులకు క్వింటాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ప్రతి రైతుకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకొని రైతులకు సరిపడే యూరియా అందించాలని ఆయన కోరారు అనంతరం స్థానిక తహసిల్దార్ జగదీశ్వరరావు కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ మండల అధ్యక్షుడు నూనెటి సంపత్ యాదవ్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ఆయా గ్రామాల మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానం

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త*

ఉత్తమ ఉపాధ్యాయురాలు ను ఘనంగా సన్మానించారు.సిరిసిల్లకు చెందిన ప్రభుత్వ టీచర్ మరింగంటి ఉదయశ్రీ.. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఉదయశ్రీ ప్రస్తుతం ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ లో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఉదయశ్రీ గత 27 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా సేవలు అందిస్తున్నారు. ఉత్తమ బోధన అందిస్తూ, చక్కటి ప్రతిభ కనబరుస్తున్నారు. ఆమె సేవలకు గుర్తింపుగా పాఠశాల విద్యా శాఖ అధికారులు.. ఉదయశ్రీని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసి ప్రశంసా పత్రం, మెమెంటోతో సత్కరించారు. ఎల్లారెడ్డిపేట



మండల వనరుల కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. మండల విద్యాధికారి కృష్ణహరి, ఎల్లారెడ్డిపేట మండల ఉపాధ్యాయ సంఘాల ప్రధాన బాధ్యులు, స్కూలు కాంప్లెక్స్ హెచ్ ఎంలు, టీచర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మరికొందరు ఉత్తమ టీచర్లు ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్నారు.

## పేద విద్యార్థిని చదువుకు ప్రభుత్వం ఆర్థిక భరోసాలక్ష రూపాయల చెక్కును అందజేత

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

పేద విద్యార్థిని చదువుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది, చదువు మధ్యలో ఆగిపోకుండా కళాశాలలో చెల్లించాల్సిన ఫీజు కోసం ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడోజు ఆశ్రిత హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు కళాశాలలో బీటెక్ మూడవ తరగతి చదువుతుంది. కళాశాలలో ఫీజు చెల్లించేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని, ఆర్థిక సహాయం చేయాలని హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించింది. స్పందించిన ప్రభుత్వం తగిన సహాయం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆశ్రిత తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ సందీప్



కుమార్ ఝా లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఉన్నత విద్య అభ్యసించి, లక్ష ్యం చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. తమ కూతురు చదువుకు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వం, సహకరించిన జిల్లా కలెక్టర్ కు ఆశ్రిత తల్లిదండ్రులు కృతజ్ఞతలు

## తాసిల్దార్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు



*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కాలోజీ నారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి తహసిల్దార్ జయంత్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని,తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని,తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితల ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా తాసిల్దార్ జయంతి అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ దినేష్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా కాళోజీ నారాయణ రావు జయంతి

*ధర్మసాగర్ సెప్టెంబరు 9 (ప్రభాతవార్త):*

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సెప్టెంబర్ 9 న ప్రముఖ కవి రచయిత స్వాతంత్ర్య సమరయోధుడు ప్రజా కవి కాళోజి నారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ధర్మసాగర్ మండల తహసిల్దార్ జి సదానందం ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కాళోజి స్వాతంత్ర్య సమరంలో చురుకైన పాత్ర పోషించి జైలు శిక్షలు అనుభవించారనీ ఆయన కవిత్వం సామాన్య ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుందనీ భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారంతో కాళోజీ నారాయణరావు గౌరవించిందని తెలంగాణా భాష లో రాసిన పద్యాలు గేయాలు ప్రజలలో విస్తృతంగా ప్రాచుర్యం పొందాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరును గౌరవిస్తూ కాలోజీ నారాయణరావు విశ్వవిద్యాలయం ని స్థాపించిందనీ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9 న ఆయన జయంతిని తెలంగాణా భాషా దినోత్సవంగా జరుపుకుంటారని ఆయన కవిత్వం భావాలు తెలంగాణ గళం ఎప్పటికీ ప్రజలగుండెల్లో నిలిచిపోతాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాహసిల్దార్ సంతోష్ ఆర్ ఐ అనిత తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్లు స్వాతి శిరీష రాకేష్ అఖిల్ కౌశిక్ టైపిస్టు పద్మావతి భూభారతి ఆపరేటర్ సాగరిక చైన్ మెన్ లు రాజు రవీందర్ రికార్డ్ అసిస్టెంట్లు గుండు రాజ్ కుమార్ అనిల్ అటెండర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపడాలి

హాస్టల్ లో సదుపాయాలు బాగుండాలి

హనుమకొండలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్

*సెప్టెంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపరిచే విధంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ లష్కర్ బజార్ లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సదుపాయాలు, విద్యార్థుల సంఖ్య, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఐదు, ఆరు, ఏడు తరగతులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షి ంచేందుకు తెలుగు ఆంగ్లం గణిత పాఠ్యాంశాలను విద్యార్థులతో కలెక్టర్ చదివించారు. ఈ నెలలో నిర్వహించనున్న మిడ్లెన్ టెస్ట్ కు ఏవిధంగా సన్నద్ధమవుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ ను పరిశీలించి భోజనం ఎలా ఉంటుంది, మెనూ ప్రకారం అందిస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. డార్మెట్రీ ని కూడా పరిశీలించారు. వాటర్ సమస్య ఉండగా దాని గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్లో సదుపాయాలు బాగా ఉండాలని సూచించారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, హనుమకొండ ఎంఈవో నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి నారాయణరావు సేవలు చిరస్మరణీయం

*సెప్టెంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా హనుమకొండలోనీ నక్కలగుట్టలో ఉన్న కాళోజి నారాయణరావు విగ్రహానికి కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. కాళోజి నారాయణరావు ఆశయాలను ముందుకు కొనసాగించడానికి ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాటలను తూటాలలాగా మలిచి సమైక్యాంధ్ర గుండెల్లో నిద్రపోయిన మహాకవి కాళోజి నారాయణరావు అని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. కాళోజీ నారాయణరావు రచనలు, పదాలు, మాటలు ప్రజల కోసం, ఉద్యమాల కోసం ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు.. ప్రజల కోసం పదాలను పద్యాల రూపంగా అల్లిన మహా గొప్పకవి కాళోజి నారాయణరావు అని మాజీ కుడా చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ గుర్తు చేశారు.... ఈ కార్యక్రమంలో ఓబిసి ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, ఓబిసి నాయకులు రామస్వామి గౌడ్ పులి రజనీకాంత్, పులి సారంగపాణి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన మండల స్థాయి కళా ఉత్సవ్

*ధర్మసాగర్ సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):*

ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల టీచింగ్ లెర్నింగ్ సెంటర్ భవనంలో మండల విద్యాధికారి డాక్టర్ రామ్ దన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కళా ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ధర్మ ప్రకాష్ ఉపాధ్యాయ బృందం కార్యక్రమ సమన్వ యకర్తలుగా వ్యవ హరించా రు.ఈ మండల స్థాయి కళా ఉత్సవంలో భాగంగా ధర్మసాగర్ మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కళా ప్రదర్శన ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సా హంగా సాగింది.ఈ పోటీలకు సీనియర్ తెలుగు ఉపా ధ్యాయురాలు ఆర్.ఎన్ ఉమాదేవి సంగీత ఉపాధ్యాయురాలు ఎస్ హేమారాణి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు.ఎంపికైన వారిలో సోలో శాస్త్రీయ నృత్యం విభాగంలో దక్ష రెడ్డి ఢిల్లీ పబ్లిక్ స్కూల్, బృంద నృత్యంలో లాస్య రేణుక మధుప్రియ రిత్విక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్, కథ కథనంలో మోనిక కస్తూర్బా గాంధీ విద్యాలయం ఉన్నారని మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ తెలిపారు.

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిని కలసిన టి బి ఎన్ ఆర్ కే ఎస్ నాయకులు

*ధర్మసాగర్ సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త*

:హైదరాబాద్ లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి నివాసంలో కార్మిక నాయకులు అందరూ కలిసి ఎక్స్ గ్రేసియా పెంచినందుకు గాను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామిని మంగళవారం శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమ శక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం ఆధ్వర్యంలో అనేక సందర్భాల్లో అన్ని జిల్లాలలో కార్మిక సంక్షేమం కోసం సభలు సమావేశాలు ర్యాలీలు రాస్తారోకోలు నిర్వహించి మా కార్మిక నిధి నుండి సంక్షేమ పథకాలు రెండింతలు చేయాలని ప్రభుత్వన్నీ అడగడం జరిగిందనీ మా సమస్యలు ముఖ్య మంత్రి ఏనుముల రేవత్ రెడ్డి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యలు తీర్చినందుకు తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టి బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెలిమెల రాములు రాష్ట్ర ఉపాధ్యకులు బస్కె దశరథం రాష్ట్ర కార్యదర్శులు నల్ల స్వామి రాసమల్ల కొమురయ్యా కేశవులు జిల్లా అద్యక్షులు ఎండి సాధిక్ జనగామ జిల్లా అద్యక్షులు తుడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతే రైతులకు యూరియా కష్టాలురాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దగ్ధం

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**

చిగురుమామిడి మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున రాస్తా రోకో నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వం యూరియా అందించడం లేదని చేసిన ఆరోపణ లను ఖండిస్తూ రాష్ట్రానికి సరిపడ యూరియా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పంపిందని, దానిని రైతులకు పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. అంతే కాకుండా మన చిగురుమామిడి మండలములో గత సంవత్సరం ఏప్రిల్ 1 వ తేది నుండి సెప్టెంబర్ 1వ తేది వరకు 15.33 మెట్రిక్ టన్నులు కేంద్రం నుండి పంపగా ఈ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేది నుండి సెప్టెంబర్ 8 వ తేది వరకు 17.10 మెట్రిక్ టన్నుల యూరియా మన చిగురుమామిడి



మండలానికి నరేంద్ర మోడి ప్రభుత్వం పంపిం దని గతేడాది వర్షాకాలం సీజన్ కంటే 2.23 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినా దానిని పంపిణీ చేయడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్వయానా రాష్ట్ర ముఖ్య మంత్రి అధికారుల సమన్వయ లోపం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని తెలిపారని, ఒకవైపు హుస్నాబాద్ శాసన సభ్యులు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రైతులు అవసరానికంటే ఎక్కువ యూరియా తీసుకొని నిల్వ పెట్టుకున్నారని మాట్లాడటం రైతులను అవమానించడమేనని వెంటనే పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు ఈ రోజు రాత్రి పగలు చెప్పులు లైన్ లో పెట్టి పరిస్థితి రావడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత వైఖరే కారణమన్నారు.గత 11 సంవత్సరాలుగా రానటువంటి యూరియా కొరత ఇప్పుడే ఎందుకు వస్తుందని పరిపాల చేత కాక పోతే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గద్దె దిగాలని లేదంటే ఇప్పటికైనా వెంటనే రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్య వర్గ సభ్యులు చెప్యాల మురళి,మనోహర్, ముంజ చంద్రయ్య, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,మధుసూదన్ రెడ్డి,జంగా శ్రీనివాస్ రెడ్డి, గర్దస్ సతీష్, కంది శంకర్, బుర్ర శ్రీనివాస్, గందె చిరంజీవి,నడిగొట్టు కిరణ్,పడాల శ్రీనివాస్,పెసరి హరీష్,మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని డివిజన్ లో అంగన్వాడి రిపేర్లకు రూ.10 కోట్ల 60 లక్షల నిధులు మంజూరు

**మంథని ,ప్రభాతవార్త:**



మంథని డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడి స్పెషల్ రిపేర్లకు ప్రభుత్వం రూ.10 కోట్ల60 లక్షల నిధులను మంజూరు చేసింది. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలో ని మంథని కమాన్ పూర్ పాలకుర్తి మండలాలలోని 79 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక మరమ్మత్తుల కోసం రూ.9 కోట్ల 64 లక్షల నిధులు మంజూరు కాగా, 48 అంగన్వాడి కేంద్రాల మరమ్మత్తులకు రూ.96 లక్షల టిఎంఎఫ్టి నిధుల నుండి మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేపించారు.

# సర్కిల్ పోలీసులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు

**హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ**

**మంథని,ప్రభాతవార్త:**

న్యాయవాదిగా ఉండి,వికలాంగుడైన తనపై తప్పుడు క్రిమినల్ కేసులు నమోదు చేసి, అక్రమంగా ఫోన్ ట్యాపింగ్, నిఘా, వేధింపులు, మీడియా ద్వారా అపకీర్తి కలిగించిన వారి పై జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేసినట్లు హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ తెలిపారు.తనపై అక్రమ కేసులు నమోదు అయి సరిగ్గా ఏడాది గడుస్తున్న సందర్భంగా గతంలో తాను రాష్ట్ర డీజిపికి, రామగుండం పోలీస్ కమిషనర్ కు వలు ఫిర్యాదులు చేసి నెలలు గడుస్తున్న ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో మానవ హక్కుల పరిరక్షణ చట్టం, 1993 ప్రకారం, జాతీయ వికలాంగుల చట్టం 2016 ప్రకారం జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రాజకీయ ఒత్తిడితో, ప్రభుత్వ ఉద్యోగులుగా బాధ్యతా యుతంగా,చట్ట పరిధిలో ప్రవర్తించకుండా మంథని సర్కిల్ పోలీసులు తన వివిధ సెల్ నంబర్స్ కు ఇప్పటికి కాల్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ,ఆర్టికల్ 14, 19, 21 హక్కులు ఉల్లంఘించిన విషయంలో చర్యలు తీసుకొని చట్ట పరంగా రక్షణ కల్పించాలని ఆట్టి పిటిషన్ లో కోరినట్లు ఆయన తెలిపారు. మానవ హక్కుల రక్షణ చట్టం 1993 సెక్షన్ 12 జాతీయ వికలాంగుల చట్టం 2016 ప్రకారం తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఈ నెల 14న సూపర్‌స్పెషాలిటీ క్యాంప్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఈ నెల 14న ఆదివారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆర్జీ 1 అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కేర్ ఆసుపత్రి నుంచి కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ,గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాలకి సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్స్ ఈ క్యాంప్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఆర్జీ 1, 2, 3, ఎఎల్‌పి ఏరియాల్లో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు,సిపిఆర్ఎంఎస్ఇ, సిపిఆర్ఎంఎస్ఎన్ఇ కార్డు కలిగిన రిటైర్డు ఉద్యోగులు, వారి భార్య భర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ నెల 9 నుంచి సూపర్ స్పెషాలిటీ క్యాంప్‌కు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యాయని, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే సూపర్ స్పెషాలిటీ క్యాంప్‌కు అనుమతించబడుతారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కాళోజీ జీవితం మనందరికీ ఆదర్శం

**అఫిషియేటింగ్ జిఎం రాముడు**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



ప్రజాకవి కాళోజీ జీవితం మనందరికీ ఆదర్శ ప్రాయం అని అఫిషియేటింగ్ జిఎం రాముడు అన్నారు.సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్ర పటానికి అఫిషియేటింగ్ జిఎం రాముడు పూలమాలలు వేసి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ జీవితం నుండి స్ఫూర్తి పొందాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్ అరవింద రావు, డిజిఎం మురళీకృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఎఫ్అండ్ఎ రాంచందర్, డివైపిఎం వేణుగోపాల్, ఎస్టేట్ ఆఫీసర్ సునీత, సీనియర్ పిఓ ఎస్.సాధన్, పిఎ సత్యనారాయణ, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థులకు చేతిరాత పోటీలు

**గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**

**శంకరపట్నం, ప్రభాతవార్త:**

శంకరపట్నం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో (మోడల్ స్కూల్) హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధుర అమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు చేతివ్రత పోటీలు నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడారు 8,9,10 వ తరగతి చదువుతున్న 255 మంది విద్యార్థులకు చేతివ్రత పోటీలను నిర్వహించామని రాయడంలో మంచి నైపుణ్యము కనబరిచిన 20 మంది విద్యార్థులకు బహుమతులుగా శంకర్ నారాయణ డిక్షనరీలను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ప్రిన్సిపాల్ కే. ప్రభాకర్ గారి చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రాజు, ఎస్ రజిత, వనజ, నాగమణి , మహేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి సుభాష్ నగర్‌లోని క్రిసెంట్ పాఠశాలలో ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. డిఈఓ మాధవి, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్,స్కూల్ చైర్మన్ అయాజ్ ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడారు.క్రీడలతో గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగవచ్చుని అన్నారు.ఆర్చరీ విభాగానికి చెందిన చికితను ఇందుకు ఉదహరించారు.డిఈఓ మాధవి మాట్లాడుతూ జీవితంలో చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యపాత్ర వహిస్తాయని వివరించారు.క్రీడలు విద్యార్థి సర్వతో ముఖాభివృద్దికి దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్,క్రిసెంట్ హై స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జమీరుద్దీన్, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, డివైఎస్ఓ ఎ.సురేష్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ కె.లక్ష్మణ్, పిఈటి సంఘం అధ్యక్షులు డాక్టర్ వేల్పుల సురేందర్, పెట టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు శోభ, మండల కన్వీనర్లు దైలజ, కుమారస్వామి, సౌజన్య, క్రిసెంట్ హైస్కూల్స్ పిఈటిలు రాజేందర్, మోహన్, నజీమ్ పాల్గొన్నారు.

# ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిది

**పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని పెద్దపల్లి రెవెన్యూడివిజన్ అధికారి బి. గంగయ్య అన్నారు. మంగళవారం పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మాట్లాడుతూ,సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు.సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని తెలిపారు.విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేధాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజీ అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**



చిగురుమామిడి మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కూన సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19 నుంచి 21వ తేది వరకు నార్సింగ్ లో ఓం కన్వెన్షన్ లో నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్ ప్రో పోస్టర్ చిగురుమామిడి మండల ఎస్సై ఆర్ సాయికృష్ణ చేతులమీదుగా మంగళవారం రోజున ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, ప్రధాన కార్యదర్శి భూమన్న, కోశాధికారి మధుసూదన్ గార్లు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి గౌరవ సలహాదారు మంచికట్ల కనకయ్య ,బరిగెల సదానందం, పెనుకుల సురేష్, ప్రధాన కార్యదర్శి మ్యాదర అనిల్ కుమార్,కోశాధికారి మల్యాల వెంకటేష్, బోయిని సంపత్,పెండోట రఘునాథాచారి,మెరుగు శ్రీనివాస్,ముక్కెర శేషు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గి రహదారిని పరిశీలించిన జిల్లా అధికారి

**త్వరలోనే రోడ్డు మరమ్మత్తులు**
**ఆర్ అండ్ బి ఈఈ నర్సింహాచారి**

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూరు నుండి వెల్ది గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డును ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింహా చారి మంగళవారం పరిశీలించారు. మానకొండూరు నుండి లింగాపూర్ గ్రామం వైపుగా వెల్ది గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా గుంతలు గుంతలుగా మారి ప్రయాణం నరకంగా మారిందని దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఇటీవల వెల్ది గ్రామ యువకులు ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి కి వినతి పత్రం అందజేశారు. స్పందించిన జిల్లా అధికారి మానకొండూరు నుండి వెల్ది మీదుగా పచ్చునూర్ వరకు గుంతలు గుంతలుగా పూర్తిగా ధ్వంసం అయిన రోడ్డను గ్రామ యువకులతో కలిసి పరిశీలించారు. వెల్ది నుండి లక్ష్మీపూర్ గ్రామ సరిహద్దులో గల కల్వర్టు లను , వెల్ది నుండి రంగంపేట వరకు మట్టి రోడ్డును జిల్లా అధికారి పరిశీలించి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి కొత్త రోడ్డు వేస్తామని , అప్పటివరకు తాత్కాలిక మరమ్మత్తులు త్వరలోనే చేపడతామని జిల్లా



అధికారి వెల్ది గ్రామ యువకులకు హామీ ఇచ్చారు. గుంతల రోడ్ల సమస్యలపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, జిల్లా అధికార యంత్రాంగాన్ని కదిలించిన గ్రామ యువకులను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఏ ఈ రాజశేఖర్, వెల్ది గ్రామ యువకులు వెల్ది అక్షయ్ , ఎండీ అఖిల్ బాబా , బొబ్బిలి రాజశేఖర్ , వెల్ది శ్రీకాంత్, పోచంపల్లి మధుకర్ , ఆరెల్లి సాయికుమార్ , పిన్నమల్ల సునీల్ , ఎండీ అజారిద్దిన్ , బొబ్బిలి సాయికిరణ్ , ఎలగందుల రాజు , నగునూరి విష్ణు ,ఎండీ సోహెల్, గ్రామ యువత పాల్గొన్నారు.

## సే నో టూ డ్రగ్స్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

లడక్ ప్రాంతంలోని ఎత్తైన శిఖరం మౌంట్ కియాగర్ రి పర్వతాన్ని పెద్దపల్లి జిల్లాకు చెందిన పర్వతారోహకుడు లంకల మహిపాల్‌రెడ్డి అధిరో హించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సే నో టూ డ్రగ్స్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సెంటినరీ కాలనీ పెద్దపల్లి జిల్లాకు చెందిన మహిపాల్ రెడ్డి ఇదివరకే జాతీయంగా అంతర్జాతీయంగా 12 పర్వతాలను అధిరోహించారని, మహిపాల్ రెడ్డి ఇప్పుడు లడఖ్‌లోని మౌంట్ కియాగర్ 6100 మీటర్లు (20026 అడుగులు) పర్వతాన్ని అధిరోహించనున్నారని, ఈ పర్వతారోహణకు దేశంలోని పలు రాష్ట్రాల నుండి 16 మంది పర్వతారోహకులు బయలుదేరనున్నారు అందులో తెలంగాణకు చెందిన లెంకల మహిపాల్ రెడ్డి ఒక్కరే ఉన్నారని అన్నారు. దాదాపు 7 రోజుల పాటు జరిగే ఈ ప్రయాణంలో పర్వతాన్ని అధిరోహించి పర్వతంపై సే నో టు డ్రగ్స్,లి అనే పెద్దపెల్లి డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ రాష్ట్ర లోగో




కలిగిన త్రివర్ణ పతాకం కలిగిన బ్యానర్ ని ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సే నోటు డ్రగ్స్ బ్యానర్‌ని రిలీజ్ చేయడం జరిగింది. యువత మత్తుపదార్థాలకు మాదకద్రవ్యాలకు బానిసలు కాకూడదని క్రీడల పట్ల ఆసక్తి చూపించి జిల్లాకు రాష్ట్రానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని డ్రగ్స్ కు వ్యతిరేకంగా మహిపాల్ రెడ్డి చేసే ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రశంసించారు. అనంతరం జిల్లాస్థాయిలో ఎయిర్ రైఫిల్ షూటింగ్లో ప్రతిభ చాటిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, తదితరులున్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూర్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కంది రాజి రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల బిజెపి పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరాచారి పాల్గొని, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ శ్రేణులు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేపట్టి సంబరాలు జరుపుకున్నారు. కందిరాజి రెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిం చారు.రాజిరెడ్డి బిజెపి పార్టీ బలోపేతం కోసం చేస్తున్న సేవలను రంగు భాస్కరాచారి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్,మండల బిజెపి నాయకులు రమేష్ పటేల్, మియాపురం లక్ష్మణాచారి,శీలం కుమార్ యాదవ్,బలరాం, మద్ది రాకేష్,ఆరెల్లి శ్రీహరి, మాచర్ల కోటేశ్వర్,బోళ్ల రఘు,కొండ వరప్రసాద్,కొండ సురేష్,ప్రదీప్ యాదవ్, మీసా రమణయ్య,కిన్నెర అనిల్, మాచర్ల కోటేశ్వర్, తాడూరి కిరణ్ రెడ్డి,కొమ్ము అనిల్ యాదవ్, తాళ్ల శేఖర్,మిసా రాజేష్,హరీష్,బిజెపి నాయకు లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



ఈ నెల 5వ తేదీ న హైదరాబాద్‌లోని రాప్లాండ్ హాల్‌లోని లయన్ ధావన్‌లో జరిగిన "ప్రపంచ ఫిజియోథెరపిస్ట్ దినోత్సవం" సందర్భంగా మేము వారిని అభినందిస్తు, సత్కరిస్తున్నామని, వారికి శుభాకాంక్షలు తెలియజేస్తు ఫిజియోథెరపీ రంగంలో అద్భుతమైన సేవలు అందిస్తూ, తన కర్తవ్యాన్ని సమాజానికి అంకితం చేసిన చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన కర్నేర్ల ముకేష్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వారు ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ముకేష్ సేవాభావాన్ని, నిబద్ధతను అభినందిస్తూ, యువతకు స్పూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సన్మానం ముకేష్ కృషి, అంకితభావానికి ప్రతీక మాత్రమే కాకుండా, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని లయన్ డాక్టర్ ఇ.ఎస్. సూర్యనారాయణ మాస్టర్, మిఫ్ ప్రెసిడెంట్ ఎల్ సీ హెచ్ గార్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంజేఫ్ లయన్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి, ఎఫ్ డి ఐ గవర్నర్, జిల్లా 320 ఏ రిటైర్డ్ డూప్టీ కలెక్టర్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విశ్వ భారతి విద్యార్థులు

**రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఇద్దరు ఎంపిక**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఎన్టీపీసీ విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు కళా ఉత్సవ్ జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచారు. దీంతో రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు రెండు విభాగాల నుంచి ఎంపికయ్యారు. కళా ఉత్సవ్ ప్రోగ్రాం మొదటి దశలో మండల స్థాయి సెప్టెంబర్ 6న జరిగాయి. అందులో విజయం సాధించిన విద్యార్థులకు మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పోటీల్లో విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నుంచి 2 విభాగాల్లో ఇద్దరు విద్యార్థులు తమ సత్తా చాటారు. సోలో క్లాసికల్ డాన్స్ విభాగం నుండి 9వ తరగతి విద్యార్థిని బి.నక్షత్ర, సోలో ఇన్స్ట్రుమెంటల్ విభాగం నుండి 9వ తరగతి విద్యార్థి వి.జస్టిన్ రాజ్ సెలెక్ట్ అయ్యారు. వీరు అక్టోబర్‌లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి తెలిపారు. కాగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ బంధారపు తిరుపతి గౌడ్, నోయల్ జోసెఫ్, ప్రవీణ్ కుమార్, సునీత, వినయ్ కుమార్‌లు అభినందించారు.

## మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై దీకొండ రమేష్**

**ఓదెల, ప్రభాతవార్త:**



మానేరు డ్యాం గేట్లు తెస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు అధికారికంగా తెలిపారని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 9 సెప్టెంబర్ 2025 మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్ లోయర్ మానేరు డ్యాం గేట్లు తెరుస్తున్నామని ఇరిగేషన్ అధికారులు అధికారికంగా తెలిపారని లోయర్ మానేరు డ్యామ్ ఎగువ ప్రాంతాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అలాగే మిడ్ మానేర్ రిజర్వాయర్ నుండి వస్తున్న వరద డ్యామ్ లోకి చేరడంతో నీటి మట్టం క్రమంగా పెరగడంతో మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తారని ఓదెల మండలంలోని మానేరు నది పరివాహక గ్రామాలైన గుంపుల గ్రామం శ్రీ రామభద్ర దేవాలయం దర్శనం కోసం వచ్చే భక్తులు, గుంపుల, ఇందుర్తి బాయమ్మపల్లి రూప్ నారాయణపేట పొత్కపల్లి మడక కనగర్తి కేశవాపూర్ గుండ్లపల్లి గ్రామాల ప్రజలు రైతులు రైతు కూలీలు పశువుల కాపరులు చేపలు పట్టేవారు లోతట్టు ప్రాంతాల వారు మానేరునదిని దాటే ప్రయత్నం చేయవద్దని అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై దీకొండ రమేష్ తెలియజేశారు. అలాగే మండలంలో ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు

## ఇద్దరికీ చూపులు ప్రసాదించిన నేత్రదాత అనంతలక్ష్మి

**ఓదెల,ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రానికి చెందిన ఎంబాడి అనంతలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని మృతునిబంధువులు ఎంబాడి కుమార్, బిక్షపతి అవగాహన కల్పించడంతో ,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గ భీష్మాచారి ఆధ్వర్యంలో టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపారు నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన మృతుని కుమారులు,కోడండ్లు నారాయణ కొమురక్క,సమ్మయ్య రాజక్క,లకు మనుమలు మనుమరాండ్లు రంజిత్,మమత, సంతోష్,కీర్తన, శ్రీకాంత్,అఖిల్ కు , అవగాహన కల్పించిన ఎంబాడి కుమార్,బిక్షపతి లకు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, ఓదెలమండల అధ్యక్షులు కొండ వేణు క్యాతం మల్లేశం క్యాతం వెంకటేశ్వర్లు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మేర్గ సారంగం అల్లం సతీష్ తదితరులు అభినందించారు.